మన విశ్వం

manavishwam.com

VOICE OF THE PEOPLE-POWER OF TRUTH

తెలుగు వార్తా దినపత్రిక

MANA VISHWAM TELUGU DAILY



వరంగల్ | సంపుటి : 01 | సంచిక : 152 | శనివారం 21 నవంబరు 2026 | పేజీలు : 8 | వెల : రూ.5 | PRGI, NO : TGTEL/26/A4450 | ఎడిటర్ : నమిండ్ల ప్రమోద్

తెలంగాణలో పరిషత్ ఎన్నికలు ఎప్పుడు?



డిసెంబర్ చివర్లోనా.. జనవరి మొదట్లోనా?

- జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల షెడ్యూల్‌పై ఉత్కంఠ
- బీసీ రిజర్వేషన్ల వివాదంతో నిలిచిపోయిన ఎన్నికల ప్రక్రియ
- రెండేళ్లుగా ప్రత్యేక అధికారుల పాలనలో పరిషత్‌లు
- అధికారిక నోటిఫికేషన్ కోసం రాజకీయ పార్టీలు, ఆశావహుల ఎదురుచూపులు

తెలంగాణ బ్యూరో, నవంబర్ 20 (మన విశ్వం): తెలంగాణలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయన్న అంశంపై ఉత్కంఠ కొనసాగుతోంది. గ్రామ పంచాయతీ ఎన్నికలు పూర్తయినా మండల, జిల్లా పరిషత్ ఎన్నికల నిర్వహణపై స్పష్టత రాలేదు. డిసెంబర్ చివరి వారంలో లేదా 2027 జనవరి మొదటి వారంలో ఎన్నికలు నిర్వహించే అవకాశముందంటూ ప్రచారం జరుగుతున్నప్పటికీ రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి అధికారిక షెడ్యూల్ వెలువడినట్లు నిర్ధారణ కాలేదు. 2025 జూలైలో రాష్ట్ర ప్రభుత్వం 5,773 ఎంపీటీసీ, 566 జడ్పీటీసీ స్థానాలను ఖరారు చేయగా, అదే ఏడాది సెప్టెంబర్‌లో ఎన్నికల సంఘం ప్రకటించిన షెడ్యూల్‌లో 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలు ఉన్నాయి. తాజా ఎన్నికల నోటిఫికేషన్ లో తుది స్థానాల సంఖ్యపై స్పష్టత రావాల్సి ఉంది. దీంతో రాజకీయ పార్టీలతో పాటు ఎన్ని కల్లో పోటీ చేయాలనుకుంటున్న ఆశావహులు నోటిఫికేషన్ కోసం ఎదురుచూస్తున్నారు.

రెండేళ్లుగా ప్రత్యేక అధికారుల పాలన

తెలంగాణలో చివరిసారిగా 2019 మే నెలలో పరిషత్ ఎన్నికలు జరిగాయి. అప్పట్లో ఎన్నికైన పాలకవర్గాల పదవీకాలం 2024లో ముగిసింది. అప్పటి నుంచి మండల, జిల్లా పరిషత్‌లలో ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతోంది. గ్రామీణ అభివృద్ధి పనుల పర్యవేక్షణ, స్థానిక సమస్యల పరిష్కారంలో ఎన్నికైన ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం లేకపోవడం ప్రధాన సమస్యగా మారింది.

రిజర్వేషన్ల వివాదమే అడ్డంకి

2025లో పరిషత్ ఎన్నికల నిర్వహణకు ప్రయత్నాలు జరిగినప్పటికీ మిగతా 2లో..

రూ.40.96 కోట్ల ధాన్యం కేసులో ఈడీ దాడులు!

- మాజీ ఎమ్మెల్యే రేఖా నాయక్ నివాసం, రైస్ మిల్లులో సోదాలు
- 3 సీజన్లలో 9,639 మెట్రిక్ టన్నుల ధాన్యం కొరత
- ప్రభుత్వానికి సీఎంఆర్ బియ్యం అప్పగించలేదని ఆరోపణలు
- సోదాల్లో రూ.30 లక్షల నగదు స్వాధీనం
- మనీలాండరింగ్ కోణంలో ఆర్థిక లావాదేవీలపై ఆరా

నిర్మల్, నవంబర్ 20 (మన విశ్వం): రూ.40.96 కోట్ల విలువైన ప్రభుత్వ ధాన్యం కొరత కేసులో ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే అజ్మీరా రేఖా నాయక్‌కు సంబంధించిన ప్రాంతాల్లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు శుక్రవారం సోదాలు నిర్వహించారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లోని ఆమె నివాసంతోపాటు సత్తెనపల్లి గ్రామంలోని ఏఆర్ఎస్ ఇండస్ట్రీస్ రైస్ మిల్లులో ఏకకాలంలో తనిఖీలు చేపట్టారు. ప్రభుత్వానికి సరఫరా చేయాల్సిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) వ్యవహారంలో భారీగా ధాన్యం లెక్కల్లో తేలకపోవడంతో మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు ప్రారంభించారు. సోదాల్లో సుమారు రూ.30 లక్షల నగదుతోపాటు కీలక పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం.

రేఖా నాయక్‌కు సంబంధించిన ఏఆర్ఎస్ ఇండస్ట్రీస్ రైస్ మిల్లుకు



మిగతా 2లో..

రేవంత్ వన్‌టైమ్ వండర్.. తెలంగాణ బాద్‌షా కేసీఆరే!



- రాహుల్‌కు రేవంత్, డీకే శివకుమార్ రెండు ఏటీఎం కార్డులంటూ ఆరోపణ
- 2028తో ఇద్దరి రాజకీయ చెల్లుబాటు ముగుస్తుందని ఎద్దేవా
- 420 హామీలు, ఆరు గ్యారంటీల అమలుపై నిలదీత
- మూడేళ్లలో రూ.4.5 లక్షల కోట్ల అప్పులు చేశారని ఆరోపణ
- పెట్టుబడులు, ఉద్యోగాలపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్
- ఏబీపీ కాంక్లేవ్‌లో సీఎం రేవంత్‌పై కేటీఆర్ విమర్శలు

ప్రత్యేక ప్రతినిధి, నవంబర్ 20 (మన విశ్వం): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాజకీయాల్లో వన్‌టైమ్ వండర్ మాత్రమేనని, తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయే నాయకుడు కేసీఆరేనని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీకి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ రెండు ఏటీఎం కార్డులుగా మారారని ఆరోపించారు. వాటి చెల్లుబాటు 2028తో ముగుస్తుందని ఎద్దేవా చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లో ఏబీపీ నెట్‌వర్క్ నిర్వహించిన 'సదరన్ రైజింగ్ సమ్మిట్-2026'లో పాల్గొన్న కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వ పాలన, ఎన్నికల హామీలు, రాష్ట్ర అప్పులు, మిగతా 2లో..

దమ్ముంటే మోదీ, అమిత్‌షా హైదరాబాద్‌లో పోటీ చేయాలి!

- ఒవైసీని ఓడిస్తామనే మాటలు కాదు.. బరిలోకి దిగాలని సవాల్
- ఓటమి భయంతోనే పేదల ఓట్లు తొలగిస్తున్నారని ఆరోపణ
- ఈడీ, సీబీఐలతో బెదిరింపులు.. ఇప్పుడు ఓటు హక్కుపై గురి
- తెలంగాణ అభివృద్ధి కోసమే ప్రధానిని కలుస్తున్నానని స్పష్టీకరణ
- ఏబీపీ కాంక్లేవ్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు



ప్రత్యేక ప్రతినిధి, నవంబర్ 20 (మన విశ్వం): హైదరాబాద్‌లో అసదుద్దీన్ ఒవైసీని ఓడిస్తామని పదేపదే మాట్లాడుతున్న బీజేపీ నాయకులకు నిజంగా దమ్ముంటే ప్రధాని నరేంద్ర మోదీ లేదా కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్వయంగా హైదరాబాద్ లోక్‌సభ స్థానం నుంచి పోటీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. శుక్రవారం ఏబీపీ నెట్‌వర్క్ నిర్వహించిన 'సదరన్ రైజింగ్ సమ్మిట్-2026'లో పాల్గొన్న ఆయన జాతీయ రాజకీయాలు, ఓటర్ల జాబితా సవరణ, కేంద్ర ప్రభుత్వ వైఖరి, తెలంగాణ మిగతా 2లో..

90 మెడికల్ షాపుల్లో నిబంధనల ఉల్లంఘనలు!

- వైద్యుల చీటీ లేకుండానే మందుల విక్రయాలు
- మత్తు కలిగించే ఔషధాల అమ్మకాలపై ప్రత్యేక నిఘా
- రాష్ట్రవ్యాప్తంగా టీజీ సేఫ్ అధికారుల తనిఖీలు
- 90 దుకాణాలకు షోకాజ్ నోటీసులు జారీ
- నిబంధనలు ఉల్లంఘిస్తే లైసెన్సుల రద్దుకు చర్యలు



హైదరాబాద్, నవంబర్ 20 (మన విశ్వం): తెలంగాణలో వైద్యుల చీటీ లేకుండా మందుల విక్రయాలు, మత్తు కలిగించే ఔషధాల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు నిర్వహించిన ప్రత్యేక తనిఖీల్లో భారీగా నిబంధనల ఉల్లంఘనలు వెలుగుచూశాయి. తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్ (టీజీ సేఫ్) అధికారులు రాష్ట్రవ్యాప్తంగా మిగతా 2లో..

2 వేల హోంగార్డుల నియామకానికి కసరత్తు!

నోటిఫికేషన్ జారీపై పోలీస్ శాఖలో కీలక చర్చ



- డిసెంబర్‌లో పోలీస్ రిక్రూట్‌మెంట్ నిర్వహణకు సన్నాహాలు
- మహిళా పోలీస్ అధికారుల సదస్సుకు ఏర్పాట్లు
- శిక్షణ, సిబ్బంది సంక్షేమంపై ప్రత్యేక దృష్టి
- నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయాలి: డీజీపీ సీవీ ఆనంద్

హైదరాబాద్ , నవంబర్ 20 (మన విశ్వం): తెలంగాణ పోలీస్ శాఖలో 2 వేల మంది హోంగార్డుల నియామకానికి కసరత్తు ప్రారంభమైంది. నియామక నోటిఫికేషన్ జారీ చేసే అంశంపై రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ ఉన్నతాధికారులతో చర్చించారు. శుక్రవారం నిర్వహించిన మినీ స్టాఫ్ ఆఫీసర్స్ సమావేశంలో సిబ్బంది నియామకాలు, శిక్షణ, సంక్షేమం, శాఖాపరమైన కార్యక్రమాలపై సమీక్షించారు. పోలీస్ శాఖలో ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా మంజూరైన సిబ్బంది సంఖ్యను పునఃసమీక్షించి మిగతా 2లో..

సిద్దిపేటలో పోటీ చేయ్.. నువ్వో నేనో తేల్చుకుందాం!

హైదరాబాద్, నవంబర్ 20 (మన విశ్వం): ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు బహిరంగ సవాల్ విసిరారు. దమ్ముంటే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేట నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా తనపై పోటీ చేయాలని, ప్రజాక్షేత్రంలోనే ఎవరి సత్తా ఏమిటో తేల్చుకుందామని అన్నారు. సిద్దిపేటలో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలకు ప్రతిస్పందనగా శుక్రవారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో హరీశ్‌రావు తీవ్ర విమర్శలు చేశారు. సిద్దిపేటలో కాంగ్రెస్ ఎమ్మెల్యేను గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తానని చెప్పడం కాదని, ముఖ్యమంత్రే నేరుగా పోటీకి మిగతా 2లో..



- సీఎం రేవంత్‌రెడ్డికి హరీశ్‌రావు బహిరంగ సవాల్
- దమ్ముంటే కాంగ్రెస్ అభ్యర్థిగా నాపై పోటీకి రావాలి
- ఇందిరమ్మ బీమా సభలో మా పేర్ల జపమేంటి?
- గంట ప్రసంగంలో 140 సార్లు కేసీఆర్, కేటీఆర్, నా ప్రస్తావన
- కృష్ణా జలాలపై అసెంబ్లీలో చర్చకు సిద్ధమా?
- 299 టీఎంసీల ఒప్పందాన్ని నిరూపిస్తే రాజీనామా చేస్తా

మన విశ్వం
VOICE OF THE PEOPLE-POWER OF TRUTH

ప్రశ్నించే ప్రతిపక్షం లేకుంటే ప్రజాస్వామ్యానికి రక్షణేది?



ప్రజాస్వామ్యానికి ఎన్నికలే పునాది కాదు.. ప్రశ్నించే స్వేచ్ఛ, జవాబుదారీతనం, ప్రజల హక్కుల పరిరక్షణ కూడా ప్రాణాధారాలే. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వానికి పాలించే అధికారం ఉన్నట్లే, ఆ పాలనను ప్రశ్నించే బాధ్యత ప్రతిపక్షానికి ఉంటుంది. అధికార పక్షం ఎంత బలంగా ఉన్నా దాని నిర్ణయాలను పరిశీలించే గొంతుకలు లేకపోతే ప్రజాస్వామ్యంలో సమతుల్యత దెబ్బతినే ప్రమాదముంది. అందుకే ప్రజాస్వామ్యానికి బలమైన ప్రభుత్వం ఎంత అవసరమో, బాధ్యతాయుతమైన ప్రతిపక్షం కూడా అంతే అవసరం.

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలవుతున్నాయా? ప్రజాధనం సక్రమంగా ఖర్చవుతోందా? సంక్షేమ ఫలాలు అర్హులకు అందుతున్నాయా? ప్రభుత్వ నిర్ణయాల్లో పారదర్శకత ఉందా? ఇలాంటి ప్రశ్నలను నిరంతరం లేవనెత్తాల్సింది ప్రతిపక్షమే. శాసనసభలు, పార్లమెంటు ప్రజా సమస్యలపై చర్చలకు వేదికలు కావాలి. కానీ రాజకీయ ఆధిపత్య పోరాటాలు, వ్యక్తిగత విమర్శలు, అంతర్గత విభేదాలకే ప్రతిపక్షాలు పరిమితమైతే ప్రజల సమస్యలు మరుగునపడే ప్రమాదముంది. ప్రభుత్వాన్ని విమర్శించడం మాత్రమే ప్రతిపక్ష బాధ్యత కాదు. లోపాలను ఆధారాలతో ఎత్తిచూపడం, ప్రజలకు ఉపయోగపడే ప్రత్యామ్నాయ విధానాలను ప్రతిపాదించడం కూడా దాని కర్తవ్యమే.

అదే సమయంలో అధికార పక్షం విమర్శలను శత్రుత్వంగా భావించకూడదు. ప్రశ్నించిన ప్రతి గొంతుకనూ రాజకీయ ప్రత్యర్థిగా చూడటం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ప్రతిపక్షం లేవనెత్తిన అంశాల్లో వాస్తవాలుంటే సరిదిద్దుకోవాలి. ఆరోపణలు నిరాధారమైతే ఆధారాలతో సమాధానం చెప్పాలి. అధికార బలంతో విమర్శలను అణచివేయడం ఎంత అనుచితమో, రాజకీయ ప్రయోజనాల కోసం నిరాధార ఆరోపణలు చేయడం కూడా అంతే అనుచితం. ప్రజల ప్రయోజనాల విషయంలో అధికార, ప్రతిపక్షాలకు సమాన బాధ్యత ఉంది.ప్రతిపక్షం ఎన్నికల్లో ఓడిపోవడం ప్రజాస్వామ్యానికి ప్రమాదం కాదు. కానీ అధికారాన్ని ప్రశ్నించే అవకాశాలు కుంచించుకుపోవడం, ప్రజా సమస్యలపై చర్చలు తగ్గిపోవడం, రాజ్యాంగ సంస్థల స్వతంత్రత దెబ్బతినడం ఆందోళనకరం. ప్రజాస్వామ్య బలం కేవలం అధికార పక్షం సాధించిన సీట్ల సంఖ్యలో ఉండదు. ప్రశ్నించే ప్రతిపక్షం, స్వతంత్ర మీడియా, చైతన్యవంతమైన పౌర సమాజం, సమర్థమైన రాజ్యాంగ సంస్థలు ఉన్నప్పుడే ప్రజల హక్కులకు రక్షణ ఉంటుంది.ప్రతిపక్షం బలంగా ఉండాలంటే అధికార పక్షం బలహీనపడాల్సిన అవసరం లేదు. రెండూ తమ రాజ్యాంగబద్ధమైన బాధ్యతలను నిర్వర్తించడమే ముఖ్యం. ప్రజలు ప్రభుత్వానికి అధికారాన్ని అప్పగిస్తారు.. ప్రశ్నించే హక్కును మాత్రం వదులుకోరు. ఆ హక్కుకు ప్రతిపక్షం ఒక ప్రధాన వేదిక. అందుకే ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే గొంతుకలను బలహీనపరచడం కాదు.. వాటికి సమాధానం చెప్పే రాజకీయ సంస్కృతి పెరగాలి. ఎందుకంటే ప్రశ్నలు లేని చోట జవాబుదారీతనం తగ్గుతుంది.. జవాబుదారీతనం లేని చోట ప్రజాస్వామ్య స్ఫూర్తి బలహీనపడుతుంది!

- నమిండ్ల. ప్రమోద్, ఎడిటర్



దమ్ముంటే మోదీ, అమిత్‌షా హైదరాబాద్‌లో పోటీ చేయాలి!

(మొదటిపేజీ తరువాయి)

అభివృద్ధిపై కీలక వ్యాఖ్యలు చేశారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరిచేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఎన్నికల్లో ఓటమి భయంతో పేదలు, దళితులు, గిరిజనులు, మహిళల ఓటు హక్కును దెబ్బతీసే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. గతంలో రాజకీయ ప్రత్యర్థులను ఈడీ, సీబీఐ వంటి దర్యాప్తు సంస్థలతో బెదిరించారని, ఇప్పుడు ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకుని ఓటర్ల జాబితా నుంచి పేర్లు తొలగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ప్రజాస్వామ్యంలో పాలకులు యజమానులు కాదని, ప్రజలకు సేవకులుగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రధాని మోదీతో తన సంబంధాలపై స్పందిస్తూ, రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగించడం ముఖ్యమన్నారు. రాజకీయ విభేదాలు వేరని, అభివృద్ధి వేరని చెప్పారు. తెలంగాణకు అవసరమైన నిధులు, అనుమతులు సాధించేందుకు ప్రధానిని కలుస్తున్నానని వివరించారు. తనకు వ్యక్తిగత శత్రువులు ఎవరూ లేరని, కేసీఆర్‌తోనూ వ్యక్తిగత విభేదాలు లేవని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నాయకత్వంపైనా రేవంత్‌రెడ్డి విమర్శలు చేశారు. కేసీఆర్‌ను తన ప్రధాన రాజకీయ ప్రత్యర్థిగా భావిస్తానని, కేటీఆర్‌ను పోటీగా పరిగణించనని పేర్కొన్నారు. తండ్రి అండతోనే కేటీఆర్ రాజకీయంగా ఎదిగారని విమర్శించారు. ప్రతిపక్షం ఉండాలనే ఉద్దేశంతోనే బీఆర్ఎస్‌ను కొనసాగనిస్తున్నామని వ్యాఖ్యానించారు. నియోజకవర్గాల పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరగకూడదని రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన మాత్రమే లోక్‌సభ స్థానాలను పెంచితే దక్షిణాది రాజకీయ ప్రాతినిధ్యం తగ్గే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణలో తమ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో 65 శాతం అమలు చేశామని, మిగిలిన వాటిని వచ్చే రెండేళ్లలో పూర్తి చేస్తామని ప్రకటించారు. 'తెలంగాణ రైజింగ్-2047' లక్ష్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడతామని, విద్య, ఉపాధి, పెట్టుబడులకు ప్రాధాన్యం ఇస్తామని వివరించారు.

రేవంత్ వన్‌టైమ్ వండర్.. తెలంగాణ బాద్‌షా కేసీఆరే!

(మొదటిపేజీ తరువాయి)

పెట్టుబడులు, ఉద్యోగాల కల్పనపై విమర్శలు గుప్పించారు. 2028 డిసెంబర్‌తో రేవంత్‌రెడ్డి రాజకీయ ప్రాధాన్యం ముగుస్తుందని, బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేందుకు 420 హామీలు, 13 ప్రకటనలు, ఆరు గ్యారంటీలు ఇచ్చిందని కేటీఆర్ పేర్కొన్నారు. వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన హామీలపై వెయ్యి రోజులు దాటినా సమాధానం లేదని విమర్శించారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ చూపించిన ఆశలతోనే బీఆర్ఎస్ ఓడిపోయిందని, రెండు పార్టీల ఓట్ల శాతం మధ్య తేడా కేవలం 1.85 శాతమేనని చెప్పారు. హామీలు నెరవేర్చకుండా ప్రతిపక్ష నాయకులపై కేసులు, విచారణ కమిషన్లతో కాలం గడుపుతున్నారని ఆరోపించారు. ఢిల్లీకి సంచులు మోయడంలో ముఖ్యమంత్రికి పూర్తి మార్కులు ఇవ్వవచ్చని, ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో మాత్రం సున్నా మార్కులేనని ఎద్దేవా చేశారు. 2015 నాటి ఓటుకు నోటు కేసును ప్రస్తావిస్తూ, ఆ వ్యవహారం సుప్రీంకోర్టు పరిధిలో ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర అప్పులపై స్పందించిన కేటీఆర్, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రూ.2.8 లక్షల కోట్ల అప్పులు చేసి రైతుబంధు, కాళేశ్వరం ప్రాజెక్టు, కలెక్టరేట్ భవనాలు, హైదరాబాద్‌లో 42 ఫ్లైఓవర్లు నిర్మించామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్లలోనే రూ.4.5 లక్షల కోట్ల అప్పులు చేసిందని ఆరోపించారు. ఆ నిధులతో కొత్తగా ఏ సంక్షేమ పథకాలు, భారీ ప్రాజెక్టులు చేపట్టారో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. దావోస్, అమెరికా, జపాన్ పర్యటనల ద్వారా వాస్తవంగా ఎన్ని పరిశ్రమలు వచ్చాయి, ఎంత పెట్టుబడి వచ్చింది, ఎన్ని ఉద్యోగాలు లభించాయో శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. హైదరాబాద్‌లో సాంకేతిక రంగ ఉద్యోగాలు 2023లో 9.46 లక్షలు ఉండగా, 2026-27 నాటికి 9.39 లక్షలకు తగ్గాయని, సుమారు ఏడు వేల ఉద్యోగాలు తగ్గాయని పేర్కొన్నారు. భారత్ సమ్మిట్‌ను కాంగ్రెస్ సమ్మిట్‌గా మార్చారని కేటీఆర్ విమర్శించారు. రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ ప్రచారం కోసం రూ.100 కోట్లకు పైగా ప్రజాధనం ఖర్చు చేశారని ఆరోపించారు. ఈ సదస్సుతో తెలంగాణకు కలిగిన ప్రయోజనాలను వెల్లడించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కరవు పరిస్థితులకు ఎల్‌నినో కంటే కాంగ్రెస్ పాలనా వైఫల్యమే కారణమని ఎద్దేవా చేశారు. హైడ్రా కూల్చివేతలతో పేదల జీవనోపాధి దెబ్బతింటోందని, ఆ వ్యవస్థను రాజకీయ ఒత్తిళ్లకు ఉపయోగిస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, అనిరుధ్‌రెడ్డి చేసిన ఆరోపణలనూ కేటీఆర్ ప్రస్తావించారు. ప్రభుత్వ పనుల్లో 15 నుంచి 20 శాతం కమీషన్లు డిమాండ్ చేస్తున్నారన్న ఆరోపణలపై ముఖ్యమంత్రి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. సొంత పార్టీ ఎమ్మెల్యేలు లేవనెత్తిన అంశాలపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రధాని మోదీ, సీఎం రేవంత్‌రెడ్డి ఇద్దరూ ఎన్నికల హామీల అమలులో విఫలమయ్యారని విమర్శించారు. రైతులకు రూ.15 వేల సాయం, తొలి ఏడాదిలో రెండు లక్షల ఉద్యోగాల హామీలను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీశారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ పాత్రను ప్రజలు మరచిపోరని, రేవంత్‌రెడ్డి మాటలతో కాకుండా చేసిన పనులతో కేసీఆర్‌తో పోల్చుకోవాలని కేటీఆర్ వ్యాఖ్యానించారు.



సిద్దిపేటలో పోటీ చేయ్.. నువ్వో నేనో తేల్చుకుందాం!

(మొదటిపేజీ తరువాయి)

రావాలని సవాల్ చేశారు. ప్రజా సమస్యలను పక్కనపెట్టి వ్యక్తిగత విమర్శలకే ప్రాధాన్యం ఇస్తున్నారని మండిపడ్డారు.

గంటలో 140 సార్లు మా పేర్లేనా?

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం పేరుతో నిర్వహించిన సభలో పథకం ప్రయోజనాల కంటే బీఆర్ఎస్ నాయకుల విమర్శలకే ముఖ్యమంత్రి ఎక్కువ సమయం కేటాయించారని హరీశ్‌రావు ఆరోపించారు. గంట ప్రసంగంలో కేసీఆర్ పేరును 63 సార్లు, తన పేరును 53 సార్లు, కేటీఆర్ పేరును 24 సార్లు ప్రస్తావించారని పేర్కొన్నారు. మొత్తంగా 140 సార్లు తమ పేర్లు ప్రస్తావించడం ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నమని విమర్శించారు. రైతుల కష్టాలు, కరువు పరిస్థితులు, పెండింగ్ అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి సమాధానం చెప్పలేదన్నారు.

కృష్ణా జలాలపై అసెంబ్లీలో తేల్చుకుందాం!

తెలంగాణ సాగునీటి ప్రయోజనాలను కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోందని హరీశ్‌రావు ఆరోపించారు. కృష్ణా, గోదావరి జలాలపై అసెంబ్లీ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. తన మైక్ నిలిపివేయకుండా మాట్లాడేందుకు అవకాశం కల్పిస్తే ప్రభుత్వ నిర్ణయాలపై ఆధారాలు సమర్పిస్తానన్నారు. తెలంగాణకు రావాల్సిన నీటిని వినియోగించుకోకుండా ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లేందుకు ప్రభుత్వం సహకరిస్తోందని ఆరోపించారు. దాదాపు వెయ్యి టీఎంసీల నీటిని రాష్ట్ర అవసరాలకు మళ్లించలేదని విమర్శించారు.

299 టీఎంసీల ఒప్పందాన్ని నిరూపించండి!

కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీల వాటాను గత బీఆర్ఎస్ ప్రభుత్వం అంగీకరించిందన్న ముఖ్యమంత్రి వ్యాఖ్యలను హరీశ్‌రావు ఖండించారు. తాత్కాలిక నీటి పంపిణీ ఏర్పాటును శాశ్వత ఒప్పందంగా చిత్రీకరిస్తున్నారని విమర్శించారు. 299:512 టీఎంసీల నిష్పత్తికి బీఆర్ఎస్ ప్రభుత్వం అంగీకరించినట్లు ఆధారాలు చూపిస్తే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. నిరూపించలేకపోతే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసేందుకు రేవంత్‌రెడ్డి సిద్ధమా అని ప్రశ్నించారు.

సిద్దిపేటకు రూ.1,070 కోట్ల పనులేవి?

బీఆర్ఎస్ హయాంలో సిద్దిపేటకు మంజూరైన రూ.1,070 కోట్ల అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం నిలిపివేసిందని హరీశ్‌రావు ఆరోపించారు. అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే పెండింగ్ పనులను వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. రైతులకు పంట సాయం, కరువు నివారణ, సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై సొంత పార్టీ ఎమ్మెల్యేలే విమర్శలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే వ్యక్తిగత దాడులకు దిగడం సరికాదని, తెలంగాణ ప్రయోజనాల కోసం బీఆర్ఎస్ పోరాటం కొనసాగిస్తుందని హరీశ్‌రావు స్పష్టం చేశారు.

2 వేల హోంగార్డుల నియామకానికి కసరత్తు!

ఖరారు చేయాలని అధికారులను ఆదేశించారు. అయితే హోంగార్డుల నియామక నోటిఫికేషన్ విడుదల తేదీ, అర్హతలు, దరఖాస్తుల ప్రక్రియపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడలేదు. డిసెంబర్‌లో నిర్వహించనున్న పోలీస్ రిట్రీట్‌తోపాటు మహిళా పోలీస్ అధికారుల సదస్సు ఏర్పాట్లపై డీజీపీ సమీక్షించారు. మహిళా అధికారుల వృత్తిపరమైన అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పోలీస్ శాఖ నూతన మాన్యువల్ రూపకల్పన, విడుదల ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. పోలీస్ బ్రాస్ బ్యాండ్లు, పైప్ బ్యాండ్ల పునరుద్ధరణపైనా చర్చించారు. రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్, అఖిల భారత పోలీస్ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు చేపట్టాలని సూచించారు. సిబ్బంది వృత్తి నైపుణ్యాలను పెంపొందించేందుకు వార్షిక శిక్షణ క్యాలెండర్ రూపొందించాలని ఆదేశించారు. పదవీ విరమణ చేసిన పోలీస్ అధికారుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో చర్చించిన ప్రతి అంశానికి సంబంధించి అధికారులకు బాధ్యతలు అప్పగించి, నిర్దిష్ట గడువులోగా పనులు పూర్తి చేయాలని డీజీపీ సీవీ ఆనంద్ స్పష్టం చేశారు.

తెలంగాణలో పరిషత్ ఎన్నికలు ఎప్పుడు?

(మొదటిపేజీ తరువాయి)

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే అంశంపై న్యాయ పరమైన వివాదం తలెత్తింది. మొత్తం రిజర్వేషన్ల పరిమితిపై అభ్యంతరాలు వ్యక్తమవడంతో హైకోర్టు జోక్యంతో ఎన్నికల ప్రక్రియ నిలిచిపోయింది. అనంతరం గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహించినప్పటికీ ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెండింగ్‌లోనే ఉన్నాయి. కొత్తగా ఎన్నికలు నిర్వహించాలంటే రిజర్వేషన్ల ఖరారు, చట్టపరమైన స్పష్టత కీలకంగా మారాయి.

డిసెంబర్‌లో ఎన్నికలు జరిగేనా?

పరిషత్ ఎన్నికలను డిసెంబర్ చివర్లో లేదా జనవరి మొదట్లో నిర్వహించే అవకాశముందని గత నెలలో వార్తలు వెలువడ్డాయి. అయితే ఇవి అధికారికంగా ఖరారైన తేదీలుకావు. ఓటర్ల జాబితాల సిద్ధం, రిజర్వేషన్ల ఖరారు, పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, ఎన్నికల సిబ్బంది నియామకం వంటి ప్రక్రియలు పూర్తికావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో డిసెంబర్‌లోనే పోలింగ్ జరుగుతుందని ఇప్పుడే చెప్పలేని పరిస్థితి నెలకొంది.

నోటిఫికేషన్‌పైనే అందరి దృష్టి

పరిషత్ ఎన్నికలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీలకు గ్రామీణ స్థాయిలో రాజకీయ బలాన్ని పరీక్షించుకునే అవకాశంగా మారనున్నాయి. మండల, జిల్లా పరిషత్‌లలో ఆధిపత్యం సాధించడం పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారనుంది. మరోవైపు ఎన్నికల జాప్యంతో గ్రామీణ స్థానిక సంస్థల్లో ప్రజాప్రాతినిధ్య లోటు కొనసాగుతోంది. రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ విడుదల చేసిన తర్వాతే నామినేషన్లు, పోలింగ్, ఓట్ల లెక్కింపు తేదీలపై స్పష్టత రానుంది. అప్పటివరకు పరిషత్ ఎన్నికలు ఎప్పుడన్న ఉత్కంఠ కొనసాగనుంది.

రూ.40.96 కోట్ల ధాన్యం కేసులో ఈడీ దాడులు!

(మొదటిపేజీ తరువాయి)

2022-23, 2023-24, 2024-25 యాసంగి సీజన్లలో ప్రభుత్వం ధాన్యం కేటాయించింది. నిబంధనల ప్రకారం ధాన్యాన్ని మిల్లింగ్ చేసి నిర్ణీత పరిమాణంలో బియ్యాన్ని ప్రభుత్వానికి అప్పగించాల్సి ఉంది. అయితే పౌరసరఫరాల శాఖ తనిఖీల్లో 9,639.962 మెట్రిక్ టన్నుల ధాన్యం కొరత ఉన్నట్లు గుర్తించారు. దీని విలువ సుమారు రూ.40.96 కోట్లుగా అధికారులు అంచనా వేశారు. ఈ వ్యవహారంపై పౌరసరఫరాల శాఖ ఫిర్యాదు మేరకు ఖానాపూర్ పోలీసులు గతంలోనే కేసు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహితలోని 316(2), 316(5), 318(4) సెక్షన్లతోపాటు నిత్యావసర సరుకుల చట్టంలోని నిబంధనల కింద దర్యాప్తు చేపట్టారు. పోలీసుల కేసు ఆధారంగా రంగంలోకి దిగిన ఈడీ అధికారులు ధాన్యం కేటాయింపులు, మిల్లింగ్ రికార్డులు, బియ్యం సరఫరా వివరాలు, బ్యాంకు లావాదేవీలను పరిశీలించారు. ధాన్యం పక్కదారి పట్టిందా? అక్రమంగా వచ్చినట్లు అనుమానిస్తున్న నిధులు ఇతర ఖాతాలకు మళ్లాయా? ఆస్తుల కొనుగోళ్లకు వినియోగించారా? అనే అంశాలపై ఆరా తీస్తున్నారు. మరోవైపు తనపై రాజకీయ కక్షతోనే సోదాలు చేయిస్తున్నారని రేఖా నాయక్ ఆరోపించారు. ప్రభుత్వానికి బకాయిలుంటే చెల్లిస్తానని, విచారణకు సహకరిస్తానని తెలిపారు. ఈ కేసులో ఆరోపణలపై దర్యాప్తు కొనసాగుతుండగా, నేరం రుజువు కావాల్సి ఉంది.

90 మెడికల్ షాపుల్లో నిబంధనల ఉల్లంఘనలు!

(మొదటిపేజీ తరువాయి)

నిర్వహించిన తనిఖీల్లో 90 మెడికల్ షాపుల్లో లోపాలు గుర్తించి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు విక్రయించడం, అర్హత కలిగిన ఫార్మసిస్టులు లేకపోవడం, కొనుగోలు-అమ్మకాల రికార్డులు నిర్వహించకపోవడం వంటి ఉల్లంఘనలు గుర్తించినట్లు అధికారులు వెల్లడించారు. నిబంధనల ఉల్లంఘనల తీవ్రతను బట్టి లైసెన్సుల సస్పెన్షన్ లేదా రద్దుతోపాటు చట్టపరమైన చర్యలు చేపడతామని హెచ్చరించారు.

మూరు వేషాల్లో తనిఖీలు

మత్తు కలిగించే మందుల అక్రమ విక్రయాలను గుర్తించేందుకు అధికారులు సాధారణ వినియోగదారుల మాదిరిగా మెడికల్ షాపులకు వెళ్లి తనిఖీలు నిర్వహించారు. హైదరాబాద్‌లోని కోఠి, అబిడ్స్, నాంపల్లి, ఖైరతాబాద్, పంజాగుట్ట, అమీర్‌పేట, ఎస్ఆర్‌నగర్, ఎర్రగడ్డ, జూబ్లీహిల్స్, బంజారా హిల్స్‌తోపాటు పలు ప్రాంతాల్లో తనిఖీలు జరిగాయి. ఔషధ నియంత్రణ అధికారులు, ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.

మత్తు మందులపై ప్రత్యేక నిఘా

ట్రామడాల్, ఆల్ప్రజోలం, నైట్రాజెపామ్, టాపెంటడాల్, ప్రెగాబాలిన్, జోల్పిడెమ్‌తోపాటు కోడైన్ కలిగిన దగ్గు మందుల విక్రయాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. షెడ్యూల్ హెచ్, హెచ్1, ఎక్స్ పరిధిలోని మందులను సంబంధిత నిబంధనల ప్రకారం మాత్రమే విక్రయించాలని స్పష్టం చేశారు. వైద్యుల పర్యవేక్షణ లేకుండా మందులు వినియోగించడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదముందని హెచ్చరించారు.

బిల్లులు లేవు.. రిజిస్టర్లలో లోపాలు

పలు మెడికల్ షాపుల్లో మందుల కొనుగోలు, విక్రయ బిల్లులు సక్రమంగా నిర్వహించకపోవడం, షెడ్యూల్ హెచ్1 మందుల ప్రత్యేక రిజిస్టర్లు లేకపోవడం, ప్రిస్క్రిప్షన్ వివరాలు నమోదు చేయకపోవడం వంటి లోపాలను గుర్తించారు. కొన్ని దుకాణాల్లో రిజిస్టర్డ్ ఫార్మసిస్టులు లేకుండానే మందులు విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. వరంగల్ జిల్లా వర్ధన్నపేట లోని ఓ మెడికల్ షాపులో అనుమానాస్పద ఔషధాలను స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టారు.

లైసెన్సుల రద్దు వరకు చర్యలు

ఔషధాలు, సౌందర్య సాధనాల చట్టం-1940 ప్రకారం నిబంధనలు ఉల్లంఘించిన దుకాణాలపై కఠిన చర్యలు తీసుకుంటామని టీజీ సేఫ్ హెచ్చరించింది. షోకాజ్ నోటీసులకు ఇచ్చే వివరణలు, ఉల్లంఘనల తీవ్రత ఆధారంగా లైసెన్సుల సస్పెన్షన్, రద్దు లేదా ప్రాసిక్యూషన్ చర్యలు చేపట్టనున్నట్లు తెలిపింది. మత్తు కలిగించే మందుల అక్రమ విక్రయాలపై ప్రజలు 1800-599-6969 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయవచ్చని సూచించింది.

క్షేత్రస్థాయిలో రీ-సర్వే పురోగతిని పరిశీలించిన అదనపు కలెక్టర్

మల్హర్ నవంబర్ 20 (మన విశ్వం): జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం మల్లారం గ్రామంలో కొనసాగుతున్న భూముల రీ-సర్వే పనులను అదనపు కలెక్టర్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు.గ్రామంలో సర్వే పనులు ఏ మేరకు పూర్తయ్యాయి, ప్రస్తుతం జరుగుతున్న ప్రక్రియ ఎలా కొనసాగుతోందనే అంశాలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. రీ-సర్వేలో ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా, పూర్తి పారదర్శకతతో పకడ్బందీగా పనులు నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మల్హర్ రావు మండల తహసీల్దార్ రవికుమార్‌తో పాటు రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు



మైలారంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

- కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే పథకం ప్రధాన లక్ష్యం

గన్నేరువరం, నవంబర్ 20 (మన విశ్వం): గ్రామ ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు కుటుంబాలకు అండగా నిలవడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని మైలారం గ్రామంలో గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామస్థులకు బీమా పథకం ప్రాధాన్యత, ప్రయోజనాల గురించి వివరించారు. కుటుంబ పెద్దకు అనుకోని ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా భరోసా కల్పించడంలో ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాలిపెల్లి పోచవ్వ, ఏఎంసీ డైరెక్టర్ మైసంపల్లి తిరుపతి, గ్రామ కార్యదర్శి చిరంజీవి, అంగన్‌వాడీ టీచర్ పద్మ, సీఏ రజిత,గాలిపెల్లి శంకర్,విలాసాగరం నర్సయ్య, కనుకయ్య, లక్ష్మయ్య, పరశురాములు, బురాన్, ఆపరేటర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



మైలారంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

- కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే పథకం ప్రధాన లక్ష్యం

గన్నేరువరం, నవంబర్ 20 (మన విశ్వం): గ్రామ ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు కుటుంబాలకు అండగా నిలవడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని మైలారం గ్రామంలో గురువారం ప్రారంభించారు.ఈ సందర్భంగా గ్రామస్థులకు బీమా పథకం ప్రాధాన్యత, ప్రయోజనాల గురించి వివరించారు. కుటుంబ పెద్దకు అనుకోని ప్రమాదం లేదా మరణం సంభవించినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా భరోసా కల్పించడంలో ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గాలిపెల్లి పోచవ్వ, ఏఎంసీ డైరెక్టర్ మైసంపల్లి తిరుపతి, గ్రామ కార్యదర్శి చిరంజీవి, అంగన్‌వాడీ టీచర్ పద్మ, సీఏ రజిత, గాలిపెల్లి శంకర్, విలాసాగరం నర్సయ్య, కనుకయ్య, లక్ష్మయ్య, పరశురాములు, బురాన్, ఆపరేటర్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా సర్పంచ్ వొగ్గు సాయికిరణ్ యాదవ్



- రామకిష్టయ్య కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం అందజేత

సంగారెడ్డి,నవంబర్ 20(మన విశ్వం): మానవత్వమే నిజమైన ప్రజాసేవ అనే నినాదంతో నేరడిగుంట గ్రామ సర్పంచ్ వొగ్గు సాయికిరణ్ యాదవ్ తన సేవాభావాన్ని చాటుకున్నారు. గ్రామానికి చెందిన సంగెం రామకిష్టయ్య మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తన వంతు సహాయంగా రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఆపద సమయంలో బాధిత కుటుంబానికి అండగా నిలవడం ప్రతి ప్రజాప్రతినిధి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.ప్రజాప్రతినిధులుగా పదవులు చేపట్టడం మాత్రమే కాకుండా ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ, ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలవడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఈశ్వర్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.మృతుడు సంగెం రామకిష్టయ్య ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

దంతాలపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

దంతాలపల్లి నవంబర్20(మన విశ్వం): మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల దంతాలపల్లిలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలకు చెందిన 38 మంది విద్యార్థినీ విద్యార్థులు వివిధ హోదాల్లో బాధ్యతలు స్వీకరించి ఉపాధ్యాయులు, పాఠశాల పరిపాలనా అధికారులుగా వ్యవహరించారు.ప్రధానోపాధ్యాయులు, ఆర్జేడీ, డీఈఓ, ఎంఈఓ తదితర హోదాలను విద్యార్థులు చేపట్టి తమ ప్రతిభను చాటుకున్నారు.





ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులుగా గా ఎం. కుమారస్వామి, ఆర్జెడిగా గా పి. నిఖిత, డీఈఓ గా గా పి. పార్థు, ఎంఈఓ గా పి. ఉమామహేశ్వరి వ్యవహరించారు. మొత్తం 34 మంది విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు గా బాధ్యతలు నిర్వహిస్తూ తరగతులను బోధించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా, ఆత్మవిశ్వాసంతో తమ పాత్రలను సమర్థవంతంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పి.వేణు మాధవ రెడ్డి గారు మాట్లాడుతూ,ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం, బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలను అధిరోహించాలంటే చిన్ననాటి నుంచే నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయురాలు శ్రీమతి ఏ. శ్రీదేవి, స్టాఫ్ సెక్రటరీ శ్రీ టి. సురేందర్ గుప్తా , బి రవి చందర్ , టి మంజుల, ఆర్ వేణుగోపాల్ , ఇతర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు పాఠశాల పరిపాలనా విధానాలు, ఉపాధ్యాయుల బాధ్యతలు, ప్రజాస్వామ్య విలువలు మరియు నాయకత్వ లక్షణాల గురించి ప్రత్యక్ష అనుభవాన్ని పొందారు.

గ్రామసభలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమాపై చర్చ

హత్నూర,నవంబర్ 20(మన విశ్వం): సంగారెడ్డి జిల్లా హత్నూర మండలంలోని హత్నూర గ్రామ పంచాయతీలో స్థానిక సర్పంచ్ ఎల్లయ్య ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై చర్చించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఎల్లయ్య మాట్లాడుతూ.. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నిరుపేద కుటుంబాలకు ఎంతో మేలు చేస్తుందని, ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ పథకం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి కుటుంబం ఈ పథకంపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చెక్క మానస రవీంద్ర గౌడ్ సీనియర్ నాయకుడు పండుగ రవికుమార్ వార్డు మెంబర్లు ఎన్ నగేష్ పొట్లగల కృష్ణ పి ప్రవీణ్ పండుగ శేఖర్ కె రవి కుమార్ అంగన్వాడి టీచర్ నర్సులు గ్రామ పెద్దలు ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు



బూర్గుల్‌లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా యోజన పథకం ప్రారంభం



- అర్హులైన ప్రతి కుటుంబం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి -- సర్పంచ్ సౌమ్య మోహన్

బూర్గుల్, నవంబర్ 20(మన విశ్వం): తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా యోజన పథకం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని కామారెడ్డి జిల్లా గాంధారి మండలంలోని బూర్గుల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సౌమ్య మోహన్ ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే గాంధారి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగసాని శ్రీనివాస్, తిప్పారం సర్పంచ్ ప్రమోద్ మాధవరావు, కరక్‌వాడి సర్పంచ్ సుధాకర్ రావు, సోమ్లా నాయక్ తండా సర్పంచ్, మండల ప్రజాప్రతినిధులు, గ్రామ ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఆర్థిక భద్రత కల్పించడంతో పాటు, కుటుంబ పెద్దను కోల్పోయిన సందర్భంలో ఆ కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలవడమే పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు.అనంతరం సర్పంచ్ సౌమ్య మోహన్ మాట్లాడుతూ గ్రామంలోని అర్హులైన ప్రజలందరూ ఈ పథకంపై అవగాహన కలిగి, దరఖాస్తు ప్రక్రియలో పాల్గొని ప్రభుత్వ సంక్షేమ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజల్లో పథకంపై అవగాహన కల్పించడంతో పాటు దరఖాస్తుల స్వీకరణ చేపట్టారు.

హన్మాజీపల్లిలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

- కుటుంబాలకు భరోసా కల్పించడమే లక్ష్యంగా పథకం ప్రారంభం

గన్నేరువరం, నవంబర్ 20(మన విశ్వం): గ్రామ ప్రజలకు ఆర్థిక భరోసా కల్పించే లక్ష్యంతో హన్మాజీపల్లి గ్రామంలో ఈరోజు ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్థులకు పథకం ప్రాధాన్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నందికొండ అంజిరెడ్డి, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు అమ్మిగల్ల సంపత్, ఉపాధ్యక్షులు అనుమాసుల రవీందర్ రెడ్డి, కేశవని రాజు, ప్రధాన కార్యదర్శి గూడ రవీందర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యదర్శి,గ్రామ ప్రజలు పాల్గొన్నారు



ముదిరాజ్ మహాసభ వార్షికోత్సవాన్ని, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి



- ప్రతి పల్లె, ప్రతి గ్రామం, ప్రతి పట్టణంలో ముదిరాజ్ జెండా ఆవిష్కరించాలి: పి. నారాయణ ముదిరాజ్

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 20 (మన విశ్వం): తెలంగాణ ముదిరాజ్ మహాసభ 12వ వార్షికోత్సవం,ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నవంబర్ 21న రాష్ట్రవ్యాప్తంగా వేడుకలను ఘనంగా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ఉపాధ్యక్షుడు పి. నారాయణ ముదిరాజ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వేడుకలకు సంబంధించిన గోడపత్రికలను ఆయన విడుదల చేశారు.రాష్ట్రంలోని ప్రతి పల్లె, ప్రతి గ్రామం, ప్రతి పట్టణంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించి, వార్షికోత్సవాన్ని ఐకమత్యంతో విజయవంతం చేయాలని కోరారు.ముదిరాజ్ సామాజిక వర్గం ఐక్యతను చాటుతూ, సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్, ముదిరాజ్ నియోజకవర్గ కన్వీనర్ డి.బి. నాగభూషణం, చాపల వెంకటేశం, మాసానిపల్లి సర్పంచ్ బంటు సత్యనారాయణ, ఉపసర్పంచ్ రాజు, మాజీ ఉపసర్పంచ్ ప్యాట కృష్ణమోహన్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు చిన్నగారి కృష్ణ, పి. సంజయ్, బుచ్చయ్య, అర్జున్, యాదయ్య, శంకర్, గురువయ్య, ప్రవీణ్ కుమార్ తదితర ముదిరాజ్ బంధువులు పాల్గొన్నారు.

నల్లబెల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా వైనాల వీరాస్వామి ఏకగ్రీవం



- వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పరికి త్యాగరాజు.. నూతన కమిటీ ఎన్నిక

నల్లబెల్లి, నవంబర్ 20(మన విశ్వం): నల్లబెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా వైనాల వీరాస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం నల్లబెల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు మాలోతు చరణ్‌సింగ్, పీఏసీఎస్ చైర్మన్ ఎర్రబెల్లి రఘుపతిరావు ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు.వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పరికి త్యాగరాజు, ఉపాధ్యక్షులుగా గాజు భిక్షపతి, కొత్తపెల్లి రమణాచారి, ప్రధాన కార్యదర్శిగా పాండవుల శంకర్‌లింగం, కార్యదర్శులుగా గాజుల రాజేందర్, కోయిల వీరన్న, ప్రచార కార్యదర్శిగా బత్తిని హరీష్, కోశాధికారిగా రెడ్డి రంజిత్, సలహాదారుగా వేముల రాజును ఎన్నుకున్నారు.కమిటీ సభ్యులుగా కనకం సాగర్, గాదెగొని రమేష్, సామల సారంగం, ఎండీ అంజద్, త్రికోవెల రామ్మోహన్, ఉడుత ప్రభాకర్, నానబోయిన ఎల్లయ్య, యాదగిరి నరేష్, ముటికే శ్రీను, నాగిల్ల బాబులను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు వైనాల వీరాస్వామితో పాటు కమిటీ సభ్యులకు నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చిట్యాల తిరుపతిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ చార్ల శివారెడ్డి, బత్తిని మల్లయ్య, మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం, మాజీ ఎంపీటీసీ జన్ను జయరావు, ప్రతాప్‌సింగ్, గ్రామ యువజన అధ్యక్షుడు మర్రి రాజు, మాసంపల్లి అఖిల్, సామల దేవేందర్, చింతకింది శ్రీహరి, వేముల రాజు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య సమరయోధుడు బస్వ మాణయ్య సేవలు చిరస్మరణీయం



- నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు..
- మహిళా సాధికారత, కుల నిర్మూలనకు కృషి చేసిన మహనీయుడు

సంగారెడ్డి, నవంబర్ 20 (మన విశ్వం): అందోల్ నియోజకవర్గ తొలి శాసన సభ్యులు, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు స్వర్గీయ శ్రీమాన్ బస్వ మాణయ్య గారి జయంతి వేడుకలను జోగిపేట పట్టణంలో ఘనంగా నిర్వహించారు. జోగిపేట మున్సిపల్ పట్టణ అభివృద్ధి సమితి ఆధ్వర్యంలో పట్టణంలోని చారిత్రక కట్టడం క్లాక్ట వర్ మధ్య రంగం వద్ద ఈ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా బస్వ మాణయ్య గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నిర్వహించిన జయంతి సభలో పలువురు వక్తలు ఆయన చేసిన ప్రజాసేవలను, స్వాతంత్ర్య పోరాటంలో అందించిన సేవలను స్మరించుకున్నారు.నిజాం నిరంకుశ పాలనకు, రజాకార్ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన పోరాట యోధుడిగా బస్వ మాణయ్య గారిని కొనియాడారు. ఆయన పోరాట పటిమతో ప్రజల్లో చైతన్యం నింపి, రజాకార్ల అరాచకాలను ఎదిరించడంలో కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ, అంటరానితనం నిర్మూలన, కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని వక్తలు తెలిపారు. జోగిపేట పట్టణ అభివృద్ధికి పునాదులు వేసి, పట్టణ చరిత్రలో చెరగని ముద్ర వేసిన మహనీయుడని కొనియాడారు.

బస్వ మాణయ్య గారి జీవిత చరిత్ర, పోరాట స్ఫూర్తి భావితరాలకు తెలియజేసేలా పాఠ్యాంశాల్లో ఆయన చరిత్రను చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు.

నేటి యువత ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్లు డి.బి. నాగభూషణం ముదిరాజ్, ఎం. మల్లికార్జున్ గుప్తా, బీఆర్ఎస్ నాయకులు చాపల వెంకటేశం ముదిరాజ్, సార శ్రీధర్, బిర్ల శంకర్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్‌దాకూరి శివశంకర్, కౌన్సిలర్ అరుణ్ కుమార్, బస్వ మాణయ్య కుటుంబ సభ్యులు బస్వయిదిష్టర్, గాయత్రి, అయిత్రి, బస్వ సత్య ప్రకాష్, పట్టణ ప్రముఖులు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

సహకార సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘుపతిరావు



నల్లబెల్లి, నవంబరు 20: (మన విశ్వం) : నల్లబెల్లి మండలంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం సహకార సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘుపతిరావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులకు ఎంతో భరోసానిస్తాయని అన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని దళారులకు తక్కువ ధరకు విక్రయించకుండా, ప్రభుత్వం ప్రకటించిన కనీస మద్దతు ధరకు అమ్ముకునేందుకు ఈ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. రైతులకు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించడంతో పాటు దళారుల దోపిడీకి అడ్డుకట్ట వేయడంలో కొనుగోలు కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ప్రభుత్వం సూచించిన ఏడు రకాల సన్నధాన్యానికి క్వింటాలుకు ఐదు వందల రూపాయల చొప్పున అదనపు ప్రోత్సాహక నగదు అందించనున్నట్లు తెలిపారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని బియ్యం మిల్లులకు తరలించే బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందని, దీంతో రైతులపై అదనపు రవాణా భారం పడదని వివరించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉండటం వల్ల చిన్న, సన్నకారు రైతులకు రవాణా ఖర్చులు తగ్గి, వారి శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుందని అన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన గోనె సంచులు, ధాన్యం తేమ శాతాన్ని కొలిచే యంత్రాలు, ధాన్యాన్ని శుభ్రపరిచే పరికరాలు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. రైతులు ఈ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల రెవెన్యూ అధికారి ముప్పు కృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మలోత్ చరణ్ సింగ్, సహకార సంఘం ముఖ్య కార్యనిర్వహణ అధికారి మొగిలి, సహకార సంఘం సంచాలకులు చార్ల శివారెడ్డి, వైనాల అశోక్, మామిండ్ల రాజిరెడ్డి, త్రీకోవెల మురళి,బత్తిని మల్లయ్య,సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు ఇస్తారీ శేఖర్, ఉప సర్పంచ్ బోళ్ల సర్వేశం, గ్రామ కమిటీ అధ్యక్షుడు మోత్కూరి కుమారస్వామి, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల ధాన్యం కొనుగోళ్లలో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

- సన్న వడ్లకు బోనస్ వెంటనే చెల్లించాలి.. దళారుల చేతిలో రైతులు మోసపోతున్నారు
- రెండు, మూడు రోజుల్లో కొనుగోళ్లు ప్రారంభించకపోతే జిల్లా బంద్, కలెక్టరేట్ ముట్టడి
- ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ హెచ్చరిక



కామారెడ్డి జిల్లా, నవంబర్ 20(మన విశ్వం): లింగంపేట్ మండలంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ఆరోపించారు. శుక్రవారం లింగంపేట్ మండలంలో పర్యటించి ధాన్యం కొనుగోలు పరిస్థితులపై రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు సకాలంలో ప్రారంభించకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. లింగంపేట్ మండలంలో ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో రైతులు ప్రైవేట్ వ్యాపారులకు తక్కువ ధరలకు ధాన్యం విక్రయించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సన్న వడ్లను క్వింటాలుకు కేవలం రూ. 2,800కే కొనుగోలు చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన బోనస్ కూడా రైతులకు అందడం లేదని విమర్శించారు.దొడ్డు వడ్ల కొనుగోలుకు సరైన ఏర్పాట్లు లేకపోవడంతో పాటు క్వింటాలుకు ఆరు కిలోల వరకు తరుగు తీస్తూ రైతులను నష్టపరుస్తున్నారని ఆరోపించారు. సుమారు 40 రోజులుగా రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల వద్ద ఉంచుకొని ఎదురు చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ కొనుగోళ్లు లేకపోవడంతో దళారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు.లింగంపేట్ మండలం భవానిపేట్ గ్రామంలో కర్ణాటక నుంచి వచ్చిన దళారులు 10 లారీల ధాన్యాన్ని కొనుగోలు చేసి రైతులకు డబ్బులు చెల్లించకుండా ఫోన్లు స్విచ్ఛాఫ్ చేసి వెళ్లిపోయారని, దీంతో రైతులు మోసపోయారని పేర్కొన్నారు.ప్రభుత్వం వెంటనే సన్న వడ్లకు బోనస్ చెల్లించాలని, యాసంగి రైతుబంధు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సన్న, దొడ్డు వడ్లను ఎలాంటి కోతలు, తరుగు లేకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. రైతులు దళారులకు ధాన్యం విక్రయించి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా రైతాంగాన్ని ఆదుకోవాలని సూచించారు.రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డీసీఓతో ఫోన్‌లో మాట్లాడినట్లు తెలిపారు. వెంటనే ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మరో రెండు మూడు రోజుల్లో కొనుగోళ్లు ప్రారంభించకపోతే జిల్లా బంద్‌తో పాటు కలెక్టరేట్ ముట్టడి చేపడతామని హెచ్చరించారు.తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు ఒరిగిందేమీ లేదని, సభలు నిర్వహిస్తూ కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావులను విమర్శించడం తప్ప రైతుల సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందని విమర్శించారు. కేసీఆర్‌ను విమర్శించే అర్హత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేదని అన్నారు. సిరిసిల్లను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన నాయకుడు కేటీఆర్ అని, సిద్దిపేటను అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడు హరీశ్ రావు అని పేర్కొన్నారు.ఈ పర్యటనలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ,రైతులు పాల్గొన్నాం

రంగాపురం పాఠశాలకు ఇన్‌స్పెక్టర్ నియమించాలి

- జిల్లా కలెక్టర్‌కు రిజిస్టర్ పోస్టు ద్వారా విజ్ఞప్తి



నల్లబెల్లి, నవంబర్ 20(మన విశ్వం): మండలంలోని రంగాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల డ్రాపౌట్లను రంగాపురం పాఠశాలకు ఇన్‌స్పెక్టర్ నియమించాలి జిల్లా కలెక్టర్‌కు రిజిస్టర్ పోస్టు ద్వారా విజ్ఞప్తి నల్లబెల్లి: మండలంలోని రంగాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల డ్రాపౌట్లను నివారించేందుకు వెంటనే ఇన్‌స్పెక్టర్‌ను నియమించాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నల్లబెల్లి మండల కేంద్రంలోని సబ్ పోస్టాఫీసు నుంచి జిల్లా కలెక్టర్‌కు రిజిస్టర్ పోస్టు ద్వారా వినతిపత్రం పంపించారు.ఈ సందర్భంగా బట్టు సాంబయ్య మాట్లాడుతూ.. రంగాపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల డ్రాపౌట్లను తగ్గించేందుకు ప్రభుత్వం గతంలో ఇన్‌స్పెక్టర్‌ను నియమించిందని తెలిపారు. గత విద్యా సంవత్సరంలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన మన్నె చందన ఉన్నత చదువుల నిమిత్తం తన పదవికి రాజీనామా చేశారని పేర్కొన్నారు. దీంతో ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచి పాఠశాలకు ఇన్‌స్పెక్టర్ లేకపోవడం ఆందోళన కలిగిస్తోందన్నారు.ప్రస్తుతం ఈ పాఠశాలలో 45 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తుండగా, ఇద్దరు రెగ్యులర్ ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. విద్యార్థుల డ్రాపౌట్లను అరికట్టి, పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు ఇన్‌స్పెక్టర్ నియామకం ఎంతో అవసరమని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి, ఇన్‌స్పెక్టర్ నియామకానికి సంబంధించిన మెరిట్ జాబితాలో ఉన్న అర్హులైన మరో అభ్యర్థిని వెంటనే నియమించాలని బట్టు సాంబయ్య కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జి పరికిరత్నం, మాడుగుల మహేందర్ రెడ్డి, ఎస్పీఎం అనిల్ తదితరులు పాల్గొన్నారు. నివారించేందుకు వెంటనే ఇన్‌స్పెక్టర్‌ను నియమించాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నల్లబెల్లి మండల కేంద్రంలోని సబ్ పోస్టాఫీసు నుంచి జిల్లా కలెక్టర్‌కు రిజిస్టర్ పోస్టు ద్వారా వినతిపత్రం పంపించారు.

హత్నూర ఇంద్ర క్రాంతి పథంలో డబ్బుల వ్యవహారంపై వివాదం!

- రూ.75 వేల నగదు జమ కాలేదంటూ బాధితురాలి ఆవేదన.. అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు!
- అధికారుల సమన్వయ లోపమా? పర్యవేక్షణ వైఫల్యమా?





హత్నూర,నవంబర్20(మన విశ్వం): హత్నూర మండలంలో ఇందిరా క్రాంతి పథం (ఐ కె పి) స్వయం సహాయక సంఘాల డబ్బుల వ్యవహారం వివాదాలకు దారితీస్తోంది. డ్వాక్రా సంఘాల ఆర్థిక లావాదేవీల విషయంలో పారదర్శకత కొరవాడిందని, అధికారుల పర్యవేక్షణ లోపం వల్లే డ్వాక్రా గ్రూప్ సభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయం మండలంలో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళ్తే.. హత్నూర మండల కేంద్రంతో పాటు పలు గ్రామాలలో స్వయం సహాయక సంఘాల నగదు లావాదేవీలపై తరచూ వివాదాలు తలెత్తుతున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. గత రెండు రోజుల క్రితం మండల కేంద్రం హత్నూర గ్రామానికి చెందిన మందారం స్వయం సహాయక సంఘానికి సంబంధించి రూ.75 వేల నగదు వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.బాధితురాలు దుర్గావేణి తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి.డాక్రా గ్రూపు సభ్యులకు సంబంధించిన రూ.75వేల నగదును బ్యాంకులో జమ చేయాలనే ఉద్దేశంతో సీఏ జ్యోతికి అప్పగించినట్లు దుర్గావేణి తెలిపారు.ఈ విషయంపై సి ఏ జ్యోతిని ప్రశ్నించగా మాయ మాటలతో పొంతనలేని సమాధానాలు ఇస్తూ దాటవేసే ప్రయత్నాలు చేస్తున్నారని బాధితురాలు దుర్గ వేణి సంబంధిత జిల్లా అధికారులకు స్థానిక సర్పంచ్ నల్లోల్ల ఎల్లయ్య లకు పిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా గతంలోనూ డ్వాక్రా సంఘాల సభ్యులు,సీఏల మధ్య నగదు లావాదేవీల విషయంలో ఎన్నో సార్లు వివాదాలు చోటుచేసుకున్నట్లు మండల వ్యాప్తంగా ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. గత కొన్ని నెలల క్రితం డ్వాక్రా గ్రూప్ సభ్యుల లావాదేవీల విషయంలో గందరగోళ పరిస్థితి ఏర్పడి ఓ సభ్యురాలు మృతి చెందిన సంఘటన చోటు చేసుకున్న విషయం విధిత మే.మండలంలొ డ్వాక్రా గ్రూప్ సభ్యుల వ్యవహారంపై తలెత్తుతున్న వివాదం అధికారుల పర్యవేక్షణ లోపమే కారణమని పలువురు ఆరోపిస్తున్నారు.అధికారుల పర్యవేక్షణ ఎక్కడ స్వయం సహాయక సంఘాల మహిళలు కష్టపడి పొదుపు చేసుకున్న సొమ్ము భద్రంగా ఉండేలా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉంది. అయినప్పటికీ నగదు లావాదేవీల విషయంలో తరచూ వివాదాలు తలెత్తుతుండటంతో అధికారుల పర్యవేక్షణ లోపమే కారణమని ప్రజల నుండి ప్రశ్నలు బలంగా వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా హత్నూర మండలంలోని డ్వాక్రా సంఘాల ఆర్థిక లావాదేవీలపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి, రూ.75 వేల నగదు వ్యవహారంలో వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని బాధితులు కోరుతున్నారు. అలాగే సంఘాల ఖాతాల లావాదేవీలను తనిఖీ చేసి, బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని మహిళా సంఘాల సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ విషయం పై ఎ పి ఎం రాజశేఖర్ ను వివరణ కోరగా ,75 వేల రూపాయల మండారం గ్రూప్ సభ్యుల కు సంబంధించిన వ్యవహారాన్ని స్వయంగా వారి వద్దకు వెళ్ళి విచారిస్తామని తెలిపారు. తీరా చూస్తే సమస్యను పరిష్కరించాల్సిన సదరు అధికారి విధులకు గైరాజర్ కావడం గమనార్హం.

నేటి బాలలే-రేపటి పౌరులు

- ఆనందకరమైన బాల్యంతోనే రేపటి ఉత్తమ సమాజ నిర్మాణం
- శ్రీమతి కృష్ణవేణి, రీజనల్ జాయింట్ డైరెక్టర్ వరంగల్



ములుగు, నవంబర్ 20(మన విశ్వం): జిల్లా కేంద్రంలోనీ సమీకృత కలెక్టరేట్ కార్యాలయం– సమావేశపు హాల్లో జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో బాలల హక్కుల వారోత్సవాల ముగింపు కార్యక్రమం మరియు ప్రపంచ బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్నీ జిల్లా సంక్షేమ అధికారిని ఇ.పి.(ప్రేమలత అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రీజనల్ జాయింట్ డైరెక్టర్, వరంగల్ శ్రీమతి కృష్ణవేణి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని నేటి బాల్యానికి ఆనందకరమైనటువంటి బాల్యాన్ని అందించినట్లయితే రేపటి ఉత్తమ సమాజాన్ని నిర్మించిన వాళ్లమవుతామని సూచించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలలకు బాలల హక్కుల ఒడంబడిక ఆధారంగా అనేక హక్కులు సంక్రమించడం జరిగింది, ఆ హక్కులను సంరక్షించే బాధ్యత ప్రభుత్వం, తల్లిదండ్రుల పైన ఉందని ఆ హక్కుల ఉల్లంఘన జరిగితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, హక్కుల సంరక్షణ అందరి బాధ్యత అని తెలిపారు.ఈ సందర్భంగా వివిధ పాఠశాలల నుండి హాజరైన బాలలను వివిధ బాలల సంరక్షణ చట్టాల గురించి అడిగి తెలుసుకున్నారు.పిల్లలు బాలల సంరక్షణ చట్టాలపై అవగాహన కలిగి ఉంటే సరిపోదని వారికి సమస్యలు ఎదురైనప్పుడు ధైర్యంగా ఎదుర్కోవాలని మరియు చైల్డ్ హెల్ప్ లైన్ 1098, 181 డ 100 మొదలైన నంబర్లకు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన డిస్ట్రిక్ట్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ గోపాలరావు గారు మాట్లాడుతూ బాలలు వాళ్ళ హక్కుల సంరక్షణలో భాగంగానే పౌష్టికాహారం తీసుకునే హక్కు, మంచి వాతావరణంలో పెరిగే హక్కు కలిగి ఉన్నారని, పౌష్టికరమైనటువంటి ఆహారంతో మంచి వాతావరణంలో సంరక్షించబడినట్లైతే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దబడతారని సూచించారు. బాల్యంలో చదువు ఎంత ముఖ్యమో దానితోపాటు పౌష్టికాహారం కూడా అంతే అవసరమని తెలుపుతూ, బాలలందరూ పౌష్టికాహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీమతి కే.వసుధ, చైర్పర్సన్ –బాలల సంక్షేమ సమితి ములుగు మాట్లాడుతూ నేటి పరిస్థితులలో బాలలకు అనేక సమస్యలు ఎదురవుతున్నాయని, యుక్త వయసులో వారిలో వచ్చే మార్పులని ఎప్పటికప్పుడు గమనిస్తూ మంచివైపు నడుచుకోవాలని చెడుదారుల వైపు వెళ్ళకూడదు అని సూచించారు .తెలిసి తెలియని వయసులో జరిగిన పొరపాట్లను సరిదిద్దుకుని మంచి జీవితాన్ని కొనసాగించాలని సూచించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా సంక్షేమ అధికారిని ఇ.పీ. ప్రేమలత మాట్లాడుతూ బాల్యంలో ఉన్నతమైన లక్ష్యాలని ఏర్పరచుకొని, క్రమశిక్షణతో వాటిని సాధించిన వారూ, మంచి నడవడిక కలిగిన వారు సమాజంలో ఉత్తమ పౌరులుగా గుర్తించ బడతారని అన్నారు. భారత ప్రభుత్వం 1992 లో అంతర్జాతీయ బాలల హక్కుల ఒడంబడిక పైన సంతకం చేసి బాలల హక్కులని సంర క్షించే బాధ్యతను తీసుకోవడం జరిగిందని,ఐక్య రాజ్యసమితి నవంబర్ 20నీ అంతర్జాతీయ బా లల హక్కుల దినోత్సవంగా గుర్తించడమైనది అందుకని ఈ రోజుని అంతర్జాతీయ బాలల హక్కుల దినోత్సవంగా జరుపుకుంటా మని, బాలల హక్కులకు ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేస్తూ ప్రతి ప్రభుత్వం బాలల హక్కులని సంరక్షించే బాధ్యతని తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన బాల బాలికలు నృత్యాల తో, పాటలతో అలరించారు. అనంతరం బాలల హక్కుల వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా మాట్లాడే బొమ్మ ద్వారా జిల్లా బాలల పరిరక్షణ అధికారి జె.ఓంకార్ బాలలకు సురక్షిత స్పర్శ, అసురక్షిత స్పర్శ పైన అవగాహ న కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎడ్యుకేషనల్ అధికారి– సిద్ధార్థ రెడ్డి, జిల్లా రూరల్ డెవలప్మెంట్ అధికారి, జువెనైల్ జస్టిస్ బోర్డ్ సభ్యులు– సుభాష్, డిసిఆర్బి– డివిసి కిషోర్ కుమార్, కాల్ చైల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్ –రజిత, బాల బాలికల ప్రతినిధులు కృష్ణ ప్రసాద్, హర్షిత, జిల్లాలోని నలుగురు సిడిపివోలు, సూపర్వైజర్లు, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్, సఖి, మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది కోనేరు సంస్థ సిబ్బంది మరి యు వివిధ పాఠశాలల నుండి విద్యార్థిని విద్యా ర్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కూతురి పెళ్లి కోసం రూ.25 వేల అప్పు.. 4.5 ఎకరాల

భూమి కోల్పోయిన మహిళకు 30 ఏళ్ల తర్వాత న్యాయం!



కూతురి పెళ్లి కోసం తీసుకున్న అప్పు ఓ మహిళకు మూడు దశాబ్దాల పాటు కంటిమీద కునుకు లేకుండా చేసింది. కేవలం రూ.25 వేల కోసం తాకట్టు పెట్టిన 4.5 ఎకరాల భూమి చివరకు చేజారిపోయింది. అప్పు తీర్చేందుకు రూ.2.5 లక్షలు ఇస్తానన్నా వడ్డీ వ్యాపారి కనికరించలేదు. అసలు, వడ్డీ కలిపి రూ.10 లక్షలు కట్టాల్సిందేనని పట్టుబట్టాడు. అంత మొత్తం చెల్లించలేక ఆ మహిళ ఏళ్ల తరబడి తన భూమికి దూరమైంది. అయితే మూడు దశాబ్దాల తర్వాత ఆమెకు ఊహించని ఊరట లభించింది. అధికారుల చొరవతో ఒక్క రూపాయి కూడా చెల్లించకుండానే తన 4.5 ఎకరాల భూమిని తిరిగి దక్కించుకుంది. మహారాష్ట్రలోని లాతూర్ జిల్లాలో జరిగిన ఈ ఘటన ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.లాతూర్ జిల్లా చాకూర్ తాలూకా కల్ముటి గ్రామానికి చెందిన ముండుబాయి ఇరప్ప దావ్రే.. దాదాపు 30 ఏళ్ల క్రితం తన కుమార్తె వివాహ ఖర్చుల కోసం ఓ ప్రైవేటు వడ్డీ వ్యాపారి వద్ద రూ.25 వేలు అప్పు తీసుకుంది. ఇందుకోసం తనకున్న 4.5 ఎకరాల భూమిని తాకట్టు పెట్టింది. తొలుత పంటలో వాటా ఇస్తానని చెప్పిన వడ్డీ వ్యాపారి.. ఆ తర్వాత భూమిపై ఆధిపత్యం చెలాయించాడు. నకిలీ సాక్షులను ఉపయోగించి భూమిని తన పేరు మీదకు మార్చుకున్నాడు.అయితే తీసుకున్న అప్పు తీర్చి తన భూమిని తిరిగి దక్కించుకోవాలని ముండుబాయి ప్రయత్నించింది. ఇందుకోసం అసలు, వడ్డీ కలిపి 2.5 లక్షల వరకు చెల్లించేందుకు సిద్ధమైంది. కానీ వడ్డీ వ్యాపారి మాత్రం అప్పు, వడ్డీ కలిపి మొత్తం 10 లక్షలు చెల్లించాలని లెక్కలు చెప్పాడు. భూమి కావాలంటే చెప్పినంత కట్టాల్సిందేనని డిమాండ్ చేశాడు. దీంతో చేసేదేమీ లేక మండుబాయి ఆవేదనతో ఉండిపోయింది. అలా దాదాపు 30 ఏళ్లు గడిచిపోయింది.తాజాగా కుటుంబసభ్యులు ఆర్థికంగా అండగా నిలవడంతో ముండుబాయి లతూర్ జిల్లా అధికారులను ఆశ్రయించింది. ఈ వ్యవహారంపై విచారణ జరిపిన కలెక్టర్ భరత్ బస్తవాడ్.. రెవెన్యూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో తహసీల్దార్ అనుమతితో రెవెన్యూ అధికారులు భూమి రికార్డుల్లో మార్పుల చేసి, ముండుబాయినే యజమానిగా నమోదు చేశారు. దీంతో 30 ఏళ్ల కిందట కోల్పోయి 4.5 ఎకరాల భూమి ఆమెకు తిరిగి దక్కింది.గురువారం లాతూర్ జిల్లా పర్యటనకు వచ్చిన గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ.. ముండుబాయికి భూమికి సంబంధించిన 7/12 (సాత్‌బారా) పత్రంతో పాటు ఇతర ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. తన భూమిని ఎలాంటి డబ్బు చెల్లించకుండానే తిరిగి ఇప్పించారని ఆమె ఆనందం వ్యక్తం చేసింది.తాజాగా కుటుంబసభ్యులు ఆర్థికంగా అండగా నిలవడంతో ముండుబాయి ఈ విషయంలో సహకరించిన కలెక్టర్, ఎస్పీ అమోల్ తాంబే, స్థానిక తహసీల్దార్‌కు కృతజ్ఞతలు తెలిపింది.

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సర్పంచ్ వసంత శోభన్ కృషి

- ఇందిరమ్మ కుటుంబ బీమా భరోసా కార్యక్రమం నిర్వహణ



నల్లబెల్లి, నవంబర్ 20(మన విశ్వం): మండలం రామతీర్థం గ్రామ పంచాయతీ ఆవరణంలో గ్రామ సర్పంచ్ పొదిల్ల వసంత శోభన్ అధ్యక్షతన ఇందిరమ్మ కుటుంబ బీమా భరోసా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సహకార సంఘం అధ్యక్షులు ఎర్రబెల్లి రఘుపతిరావు హాజరయ్యారు.ఈ సందర్భంగా సర్పంచ్ పొదిల్ల వసంత శోభన్ మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల ఆర్థిక భద్రతకు భరోసా కల్పించే ఇలాంటి కార్యక్రమాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. గ్రామ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న సర్పంచ్ వసంత శోభన్ చొరవను గ్రామస్తులు అభినందించారు. ముఖ్య అతిథి ఎర్రబెల్లి రఘుపతిరావు మాట్లాడుతూ ఇందిరమ్మ కుటుంబ బీమా భరోసా పథకం ముఖ్య ఉద్దేశాలు, ప్రయోజనాలు, అర్హతలను ప్రజలకు వివరించారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తికి అనుకోని ప్రమాదం జరిగినప్పుడు ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా ప్రభుత్వం అందించే బీమా భరోసా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకంపై అవగాహన కలిగి ఉండి ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.గ్రామంలోని ప్రతి కుటుంబ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించేందుకు సర్పంచ్ వసంత శోభన్ ముందుకు రావడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ప్రజా సంక్షేమం, గ్రామాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ఆమె చేస్తున్న కృషి ఆదర్శనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగ పద్మజ, మండల రెవెన్యూ అధికారి ముప్పు కృష్ణ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పింగిలి రమణారెడ్డి, ఏపీఎం సుధాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు మాలోత్ చరణ్ సింగ్, సర్పంచుల సంఘం అధ్యక్షులు ఇస్తారు శేఖర్, సహకార సంఘం సంచాలకులు చార్ల శివారెడ్డి, బత్తిని మల్లయ్య, మామిళ్ల రాజిరెడ్డి, త్రికోవెల మురళి, ఉపసర్పంచ్ ఎండీ తహేర యాకూబ్, పంచాయతీ కార్యదర్శి రమేష్, వ్యవసాయ విస్తరణ అధికారి శివకుమార్, గ్రామ పంచాయతీ అధికారి ఐలేష్, గ్రామ ప్రజలు,ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు

ఎఫ్ఆర్ఓ అరాచకాలపై జాజిమొగ్గ శ్రీనివాస్

సవాల్.. నార్కో పరీక్షలకు సిద్ధమా?



ఎఫ్ఆర్ఓకు భజన చేస్తున్న స్థానికులను కూడా వదిలిపెట్టబోమని శ్రీనివాస్ వార్నింగ్ ఇచ్చారు.

పెంచికల్‌పేట్, నవంబర్ 20(మన విశ్వం): పెంచికల్‌పేట్ ఎఫ్ఆర్ఓ అనిల్ కుమార్ అవినీతి, అరాచకాలపై జాజిమొగ్గ శ్రీనివాస్ బహిరంగ వీడియో విడుదల చేశారు. మండల కేంద్రంలోని ఎలుకపల్లి ఆంజనేయస్వామి ఆలయం సాక్షిగా ఎఫ్ఆర్ఓకు సవాల్ విసిరారు.పాలు అమ్ముకుని బతికే యాదవ బిడ్డనైన తనను వ్యక్తిగతంగా టార్గెట్ చేస్తే ఇక సహించేది లేదని హెచ్చరించారు. 15 శాతం కమిషన్లు, లంచాలు తీసుకుంటున్న ఆరోపణలపై నిజాయితీ నిరూపించుకోవడానికి తాను నార్కో అనాలసిస్ పరీక్షలకు సిద్ధమని, ఎఫ్ఆర్ఓ సిద్ధమా అని ప్రశ్నించారు. కమ్మర్‌గాం, గుండేపల్లి, అగర్‌గూడ, మురళిగూడ అడవుల్లో బొజ్జ చెట్లను పూర్తిగా నరికించారని మండిపడ్డారు. ప్రభుత్వ కార్యాలయాలు ఎవరి జాగీరు కాదని, ప్రజాప్రతినిధులను బయటకు వెళ్లమనే అధికారం ఎవరిచ్చారని నిలదీశారు

ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యం: కౌన్సిలర్

దొంగల రాజ్ కుమార్ యాదవ్



రర్ దొంగల రాజేశం, సంపత్ కుమార్, వైద్య సిబ్బంది,బస్తీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

బెల్లంపల్లి ప్రతినిధి నవంబర్ 20(మన విశ్వం): బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డు గంగారాంనగర్‌లో ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా లయన్స్ క్లబ్ ఆఫ్ కాల్‌టెక్స్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్ (మధుమేహం), బీపీ (రక్తపోటు) పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు.గంగారాం నగర్‌లోని అంగన్వాడీ పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ దొంగల రాజ్ కుమార్ యాదవ్ (చింటు) ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రజలకు ఉచితంగా షుగర్, బీపీ పరీక్షలు నిర్వహించి ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. ప్రజలు ఇలాంటి వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కాల్‌టెక్స్ ప్రెసిడెంట్ అంచె పరమేశ్వర్,సూరం లక్ష్మీనారాయణ, ట్రెజ

కెరుబ్' చిత్ర బృందానికి ఘన సన్మానం!

- స్థానిక ప్రతిభకు ప్రోత్సాహం అందించడం గర్వకారణం: కౌన్సిలర్ దొంగల రాజ్ కుమార్ యాదవ్



బెల్లంపల్లి ప్రతినిధి నవంబర్ 20(మన విశ్వం): మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని రామకృష్ణ థియేటర్‌లో నేడు విడుదలైన 'కెరుబ్' సినిమా సందడి నెలకొంది. బెల్లంపల్లి ప్రాంతానికి చెందిన ఎం.జె. నాయుడు దర్శకత్వం వహించి, నిర్మించిన ఈ సినిమా విడుదల సందర్భంగా 13వ వార్డు కౌన్సిలర్ దొంగల రాజ్ కుమార్ యాదవ్ (చింటు) థియేటర్‌కు చేరుకుని నటీనటులతో కలిసి సినిమాను వీక్షించారు.అనంతరం చిత్ర బృందంలోని నటీనటులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.బెల్లంపల్లి ప్రాంతానికి చెందిన ప్రతిభావంతులు సినీ రంగంలో రాణించడం మన ప్రాంతానికి ఎంతో గర్వకారణమని అన్నారు. ఇలాంటి మరిన్ని మంచి చిత్రాలను రూపొందించి బెల్లంపల్లికి రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అసం అఖిల్, మొటగారి రాజేష్, ఇప్ప వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ తీగలు తగిలి హార్వెస్టర్ యంత్రం దగ్ధం



హత్నూర,నవంబర్ 20(మన విశ్వం): సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం ముచ్చర్ల గ్రామ శివారులో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామ శివారులో ఓ రైతు వ్యవసాయ పొలంలో హార్వెస్టర్ మిషన్‌తో వరి కోస్తుండగా కిందకు వేలాడుతున్న విద్యుత్ తీగలు తగిలి మంటలు చేలరేగి మిషన్ పై పడ్డాయి.దీంతో ఒక్కసారిగా పెద్ద ఎత్తున మంటలు వ్యాపించినట్లు తెలిపారు. వెంటనే అప్రమత్తమైన డ్రైవర్ వాహనం నుండి కిందకు దిగి పరుగు తీయగా భారీగా చెలరేగిన మంటలకు హార్వెస్టర్ మిషన్ పూర్తిగా కాలి బూడిదయింది.ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ ష్టం జరగకపోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు

ములుగు జిల్లా కేంద్రంలో మాదిగ

మహారాజుల శోభయాత్ర కరపత్రం ఆవిష్కరణ



జిల్లా ప్రధాన కార్యదర్శి జె. కరుణాకర్

ములుగు, నవంబర్ 20(మన విశ్వం): ములుగు జిల్లా ములుగు మున్సిపాలిటీ పట్టణ కేంద్రం లో మాదిగ మహారాజుల శోభా యాత్ర కరపత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ఎం జె ఎస్ జిల్లా అధ్యక్షులు పసుల సాగర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ నవంబర్ 22 న వరంగల్ లో మాదిగ మహారాజుల శోభా యాత్ర కు భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలి

ఈ భారత దేశం యొక్క అసలు పేరు జంబూ ద్వీపం ఈ జంబూ ద్వీప అఖండ దేశానికి నాయకత్వం వహించిన ఆలోచన కర్త ఈ దేశానికి మొదటి రాజు ఈ లోకానికి ఆది పురుషుడు ఆది జాంభవ మహా రాజ్ ఆ జాంభవ జాతి వారసులే నేటి మాది గలు వేల సంవత్సరాలక్రితమే నిప్పును కనిపెట్టి ఇనుమును కరిగించి నాగలి చేసి చెరువులు తవ్వి విత్తనాలు కనిపెట్టి పంటలు పండించి ప్రపంచానికి అన్నం పెట్టి నాగరికత నేర్పి జ్ఞానా న్ని అందించి ఈ దేశాన్ని పరిపాలించిన మహా నీయలు వారే ఈ జాంభవ జాతి మాదిగలు మహా యుద్ధ వీరులు అందుకే జాంభవంతుడు జాంభవ జాతి ప్రజలు దేవుళ్ళుగా కొనియాబడ్డారు.ఇంత గొప్ప చరిత్ర ద్వారా తెలంగాణ లో ఉన్న 50లక్షల మంది మాదిగలను ఒకతాటికి తీసుకువచ్చి గ్రామ గ్రామాన జంబూద్వీప సంస్కృతిని పునర్జీవింప చేయడమే(మాదిగ జాగృతి సంఘం)యొక్క ప్రధానమైన లక్ష్యం మాదిగ జాగృతి సంఘం (మాదిగల వ్యక్తి నిర్మాణం,జీవన విధాన, సాంస్కృతిక, స్వధర్మ, స్వశక్తి ఉద్యమం ఈ కార్యక్రమం లోములుగు ఎం జె ఎస్ జిల్లా నాయకులు మోక్షజ్ఞ, మున్సిపల్ కార్మికు లు జయాకర్, ఉప్పరి శంకర్, రాజేందర్ రఘు తదితరులు పాల్గొన్నారు.

చలికాలంలో రోజూ తగినంత నీళ్లను తాగాల్సిందే.. నీరు తగ్గితే ఈ సమస్యలు వస్తాయి..



శరీరంలో నీటి కొరత ఏర్పడకుండా చూడడమే కాదు, ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని కాపాడడలోనూ నీరు కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా శ్వాసనాళాల లోపలి పొరపై ఉండే శ్లేష్మం తగినంత తేమతో ఉండేలా సహాయపడుతుంది. ఈ శ్లేష్మం గాలితోపాటు లోపలికి వచ్చే ధూళి, అలర్జీ కారకాలు, ఇతర హానికర కణాలను అడ్డుకుంటుంది. చలికాలంలో దాహం తక్కువగా అనిపించడంతో చాలామంది నీరు తాగడం తగ్గిస్తారు. అయితే ఈ సమయంలో శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, వాతావరణ మార్పులు, వాయు కాలుష్యం వల్ల ఊపిరితిత్తులపై ఒత్తిడి పెరుగుతుంది. అందువల్ల తగినంత నీరు తీసుకోవడం మరింత అవసరం.శ్లేష్మంతో ఉపయోగమేమిటి..?శ్వాసనాళాల్లో ఉండే శ్లేష్మం కేవలం దగ్గు, జలుబు సమయంలో ఏర్పడే పదార్థం మాత్రమే కాదు. ఇది శరీరానికి సహజ రక్షణ కవచంలా పనిచేస్తుంది. గాలితో లోపలికి వచ్చే ధూళి, సూక్ష్మజీవులు, కాలుష్య కణాలను పట్టుకుని ఉంచుతుంది. శ్వాసనాళాల్లో ఉండే వెంట్రుకల్లాంటి సన్నని నిర్మాణాలు ఈ శ్లేష్మాన్ని క్రమంగా గొంతు వైపు కదిలిస్తాయి. అక్కడి నుంచి అది మింగడం లేదా దగ్గడం ద్వారా బయటకు వెళుతుంది. ఈ ప్రక్రియ సక్రమంగా జరగాలంటే శ్లేష్మం తగినంత పలుచగా, తేమతో ఉండాలి. శరీరంలో నీటి కొరత ఏర్పడితే అది చిక్కగా మారి బయటకు వెళ్లడం కష్టమవుతుంది. దీంతో శ్వాసకోశ సమస్యలు ఉన్నవారికి మరింత అసౌకర్యం కలుగుతుంది.దాహం వేయకపోయినా నీళ్లను తాగాల్సిందే..చలికాలంలో దాహం వేయకపోయినా క్రమం తప్పకుండా నీరు తాగాలి. శ్వాస, మూత్ర విసర్జన, చెమట ద్వారా శరీరం నిరంతరం నీటిని కోల్పోతుంది. జ్వరం, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, కొన్ని మందుల వల్ల నీటి అవసరం పెరుగుతుంది. నీటితోపాటు సూప్‌లు, పులుసులు, పుచ్చకాయ, నారింజ, దోసకాయ, టమాటా వంటి నీటి శాతం ఎక్కువగా ఉండే ఆహారాలు కూడా ఉపయోగపడతాయి. అయితే ఎక్కువ నీరు తాగడం వల్ల కాలుష్య ప్రభావం తొలగిపోదు. ఊపిరితిత్తుల్లోకి చేరిన కాలుష్య కణాలను నీరు బయటకు పంపలేదు. అందువల్ల గాలి నాణ్యత సూచనలు పాటించడం, కాలుష్యం ఎక్కువగా ఉన్నప్పుడు బయట వ్యాయామం తగ్గించడం, పొగకు దూరంగా ఉండడం, ఇంటి గాలి నాణ్యతను మెరుగుపరచడం అవసరం.రోజుకు ఎంత నీరు తాగాలి..

ఊపిరితిత్తుల ఆరోగ్యానికి రోజుకు ఎంత నీరు తాగాలనే ప్రత్యేక పరిమాణం లేదు. వయసు, శరీర బరువు, శారీరక శ్రమ, వాతావరణం, ఆరోగ్య పరిస్థితులను బట్టి నీటి అవసరం మారుతుంది. దాహం వేసే వరకు వేచి ఉండకుండా రోజంతా కొద్దికొద్దిగా నీరు తాగాలి. గుండె లేదా మూత్రపిండాల సమస్యలతో నీటిని పరిమితంగా తీసుకోవాల్సినవారు వైద్యుల సూచన పాటించాలి. నిరంతర దగ్గు, ఆయాసం, అధిక కఫం, పిల్లికూతలు వంటి లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించాలి. ఉబ్బసం, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులు ఉన్నవారు సూచించిన మందులను కొనసాగించాలి. తగినంత నీరు తాగడంతోపాటు వ్యాయామం, టీకాలు, కాలుష్య నివారణ, పొగకు దూరంగా ఉండడం కూడా ఊపిరితిత్తుల ఆరోగ్యానికి అవసరమని నిపుణులు చెబుతున్నారు.

శరీరంలో నీటి కొరత ఏర్పడకుండా చూడడమే కాదు, ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని కాపాడడలోనూ నీరు కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా శ్వాసనాళాల లోపలి పొరపై ఉండే శ్లేష్మం తగినంత తేమతో ఉండేలా సహాయపడుతుంది. ఈ శ్లేష్మం గాలితోపాటు లోపలికి వచ్చే ధూళి, అలర్జీ కారకాలు, ఇతర హానికర కణాలను అడ్డుకుంటుంది. చలికాలంలో దాహం తక్కువగా అనిపించడంతో చాలామంది నీరు తాగడం తగ్గిస్తారు. అయితే ఈ సమయంలో శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, వాతావరణ మార్పులు, వాయు కాలుష్యం వల్ల ఊపిరితిత్తులపై ఒత్తిడి పెరుగుతుంది. అందువల్ల తగినంత నీరు తీసుకోవడం మరింత అవసరం.శ్లేష్మంతో ఉపయోగమేమిటి..శ్వాసనాళాల్లో ఉండే శ్లేష్మం కేవలం దగ్గు, జలుబు సమయంలో ఏర్పడే పదార్థం మాత్రమే కాదు. ఇది శరీరానికి సహజ రక్షణ కవచంలా పనిచేస్తుంది. గాలితో లోపలికి వచ్చే ధూళి, సూక్ష్మజీవులు, కాలుష్య కణాలను పట్టుకుని ఉంచుతుంది. శ్వాసనాళాల్లో ఉండే వెంట్రుకల్లాంటి సన్నని నిర్మాణాలు ఈ శ్లేష్మాన్ని క్రమంగా గొంతు వైపు కదిలిస్తాయి. అక్కడి నుంచి అది మింగడం లేదా దగ్గడం ద్వారా బయటకు వెళ్తుంది. ఈ ప్రక్రియ సక్రమంగా జరగాలంటే శ్లేష్మం తగినంత పలుచగా, తేమతో ఉండాలి. శరీరంలో నీటి కొరత ఏర్పడితే అది చిక్కగా మారి బయటకు వెళ్లడం కష్టమవుతుంది. దీంతో శ్వాసకోశ సమస్యలు ఉన్నవారికి మరింత అసౌకర్యం కలుగుతుంది.దాహం వేయకపోయినా నీళ్లను తాగాల్సిందే..చలికాలంలో దాహం వేయకపోయినా క్రమం తప్పకుండా నీరు తాగాలి. శ్వాస, మూత్ర విసర్జన, చెమట ద్వారా శరీరం నిరంతరం నీటిని కోల్పోతుంది. జ్వరం, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, కొన్ని మందుల వల్ల నీటి అవసరం పెరుగుతుంది. నీటితోపాటు సూప్‌లు, పులుసులు, పుచ్చకాయ, నారింజ, దోసకాయ, టమాటా వంటి నీటి శాతం ఎక్కువగా ఉండే ఆహారాలు కూడా ఉపయోగపడతాయి. అయితే ఎక్కువ నీరు తాగడం వల్ల కాలుష్య ప్రభావం తొలగిపోదు. ఊపిరితిత్తుల్లోకి చేరిన కాలుష్య కణాలను నీరు బయటకు పంపలేదు. అందువల్ల గాలి నాణ్యత సూచనలు పాటించడం, కాలుష్యం ఎక్కువగా ఉన్నప్పుడు బయట వ్యాయామం తగ్గించడం, పొగకు దూరంగా ఉండడం, ఇంటి గాలి నాణ్యతను మెరుగుపరచడం అవసరం.రోజుకు ఎంత నీరు తాగాలి..

ఊపిరితిత్తుల ఆరోగ్యానికి రోజుకు ఎంత నీరు తాగాలనే ప్రత్యేక పరిమాణం లేదు. వయసు, శరీర బరువు, శారీరక శ్రమ, వాతావరణం, ఆరోగ్య పరిస్థితులను బట్టి నీటి అవసరం మారుతుంది. దాహం వేసే వరకు వేచి ఉండకుండా రోజంతా కొద్దికొద్దిగా నీరు తాగాలి. గుండె లేదా మూత్రపిండాల సమస్యలతో నీటిని పరిమితంగా తీసుకోవాల్సినవారు వైద్యుల సూచన పాటించాలి. నిరంతర దగ్గు, ఆయాసం, అధిక కఫం, పిల్లికూతలు వంటి లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించాలి. ఉబ్బసం, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులు ఉన్నవారు సూచించిన మందులను కొనసాగించాలి. తగినంత నీరు తాగడంతోపాటు వ్యాయామం, టీకాలు, కాలుష్య నివారణ, పొగకు దూరంగా ఉండడం కూడా ఊపిరితిత్తుల ఆరోగ్యానికి అవసరమని నిపుణులు చెబుతున్నారు. శరీరంలో నీటి కొరత ఏర్పడకుండా చూడడమే కాదు, ఊపిరితిత్తుల ఆరోగ్యాన్ని కాపాడడలోనూ నీరు కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా శ్వాసనాళాల లోపలి పొరపై ఉండే శ్లేష్మం తగినంత తేమతో ఉండేలా సహాయపడుతుంది. ఈ శ్లేష్మం గాలితోపాటు లోపలికి వచ్చే ధూళి, అలర్జీ కారకాలు, ఇతర హానికర కణాలను అడ్డుకుంటుంది. చలికాలంలో దాహం తక్కువగా అనిపించడంతో చాలామంది నీరు తాగడం తగ్గిస్తారు. అయితే ఈ సమయంలో శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, వాతావరణ మార్పులు, వాయు కాలుష్యం వల్ల ఊపిరితిత్తులపై ఒత్తిడి పెరుగుతుంది. అందువల్ల తగినంత నీరు తీసుకోవడం మరింత అవసరం.శ్లేష్మంతో ఉపయోగమేమిటి..శ్వాసనాళాల్లో ఉండే శ్లేష్మం కేవలం దగ్గు, జలుబు సమయంలో ఏర్పడే పదార్థం మాత్రమే కాదు. ఇది శరీరానికి సహజ రక్షణ కవచంలా పనిచేస్తుంది. గాలితో లోపలికి వచ్చే ధూళి, సూక్ష్మజీవులు, కాలుష్య కణాలను పట్టుకుని ఉంచుతుంది. శ్వాసనాళాల్లో ఉండే వెంట్రుకల్లాంటి సన్నని నిర్మాణాలు ఈ శ్లేష్మాన్ని క్రమంగా గొంతు వైపు కదిలిస్తాయి. అక్కడి నుంచి అది మింగడం లేదా దగ్గడం ద్వారా బయటకు వెళ్తుంది. ఈ ప్రక్రియ సక్రమంగా జరగాలంటే శ్లేష్మం తగినంత పలుచగా, తేమతో ఉండాలి. శరీరంలో నీటి కొరత ఏర్పడితే అది చిక్కగా మారి బయటకు వెళ్లడం కష్టమవుతుంది. దీంతో శ్వాసకోశ సమస్యలు ఉన్నవారికి మరింత అసౌకర్యం కలుగుతుంది.దాహం వేయకపోయినా నీళ్లను తాగాల్సిందే..చలికాలంలో దాహం వేయకపోయినా క్రమం తప్పకుండా నీరు తాగాలి. శ్వాస, మూత్ర విసర్జన, చెమట ద్వారా శరీరం నిరంతరం నీటిని కోల్పోతుంది. జ్వరం, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, కొన్ని మందుల వల్ల నీటి అవసరం పెరుగుతుంది. నీటితోపాటు సూప్‌లు, పులుసులు, పుచ్చకాయ, నారింజ, దోసకాయ, టమాటా వంటి నీటి శాతం ఎక్కువగా ఉండే ఆహారాలు కూడా ఉపయోగపడతాయి. అయితే ఎక్కువ నీరు తాగడం వల్ల కాలుష్య ప్రభావం తొలగిపోదు. ఊపిరితిత్తుల్లోకి చేరిన కాలుష్య కణాలను నీరు బయటకు పంపలేదు. అందువల్ల గాలి నాణ్యత సూచనలు పాటించడం, కాలుష్యం ఎక్కువగా ఉన్నప్పుడు బయట వ్యాయామం తగ్గించడం, పొగకు దూరంగా ఉండడం, ఇంటి గాలి నాణ్యతను మెరుగుపరచడం అవసరం.నీరు కీలక పాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా శ్వాసనాళాల లోపలి పొరపై ఉండే శ్లేష్మం తగినంత తేమతో ఉండేలా సహాయపడుతుంది. ఈ శ్లేష్మం గాలితోపాటు లోపలికి వచ్చే ధూళి, అలర్జీ కారకాలు, ఇతర హానికర కణాలను అడ్డుకుంటుంది. చలికాలంలో దాహం తక్కువగా అనిపించడంతో చాలామంది నీరు తాగడం తగ్గిస్తారు. అయితే ఈ సమయంలో శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, వాతావరణ మార్పులు, వాయు కాలుష్యం వల్ల ఊపిరితిత్తులపై ఒత్తిడి పెరుగుతుంది. అందువల్ల తగినంత నీరు తీసుకోవడం మరింత అవసరం.లేదా మూత్రపిండాల సమస్యలతో నీటిని పరిమితంగా తీసుకోవాల్సినవారు వైద్యుల సూచన పాటించాలి. నిరంతర దగ్గు, ఆయాసం, అధిక కఫం, పిల్లికూతలు వంటి లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించాలి. ఉబ్బసం, దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులు ఉన్నవారు సూచించిన మందులను కొనసాగించాలి. తగినంత నీరు తాగడంతోపాటు వ్యాయామం, టీకాలు, కాలుష్య నివారణ, పొగకు దూరంగా ఉండడం కూడా ఊపిరితిత్తుల ఆరోగ్యానికి అవసరమని నిపుణులు చెబుతున్నారు. జ్వరం, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, కొన్ని మందుల వల్ల నీటి అవసరం పెరుగు తుంది. నీటితోపాటు సూప్‌లు, పులుసులు, పుచ్చకాయ, నారింజ, దోసకాయ, టమాటా వంటి నీటి శాతం ఎక్కువగా ఉండే ఆహారాలు కూడా ఉపయోగపడతాయి. అయితే ఎక్కువ నీరు తాగడం వల్ల కాలుష్య ప్రభావం తొలగిపోదు. ఊపిరితిత్తుల్లోకి చేరిన కాలుష్య కణాలను నీరు బయటకు పంపలేదు. అందువల్ల గాలి నాణ్యత సూచనలు పాటించడం, కాలుష్యం ఎక్కువగా ఉన్నప్పుడు బయట వ్యాయామం తగ్గించడం, బట్టి నీటి అవసరం మారుతుంది.

దాహం వేసే వరకు వేచి ఉండ కుండా రోజంతా కొద్దికొద్దిగా నీరు తాగాలి. గుండె లేదా మూత్రపిండాల సమస్యలతో నీటిని పరిమితంగా తీసుకోవాల్సినవారు వైద్యుల సూచన పాటించాలి. నిరంతర దగ్గు, ఆయాసం, అధిక కఫం, పిల్లికూతలు వంటి లక్షణాలు ఉంటే వైద్యులను సంప్రదించాలి.

తీకాలు, కాలుష్య నివారణ, పొగకు దూరంగా ఉండడం కూడా ఊపిరితిత్తుల ఆరోగ్యానికి అవసరమని నిపుణులు చెబుతున్నారు.

ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవంలో అధికారుల నిర్లక్ష్యం.. సర్పంచును పక్కనపెట్టి ప్రారంభోత్సవం



మాగనూరు : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో అధికారుల వ్యవహారశైలి వివాదానికి దారితీస్తోంది. మాగనూరు మండలం మందిపల్లి గ్రామంలో సర్పంచు కనీస సమాచారం, ఆహ్వానం లేకుండానే ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడంపై బీఆర్ఎస్ సర్పంచులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.
గ్రామంలో ప్రజల చేత ఎన్నికైన సర్పంచును పక్కనపెట్టి, గ్రామానికి సంబంధించిన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించడం ప్రజాప్రతినిధుల గౌరవాన్ని దెబ్బతీసే విధంగా ఉందని వారు ఆరోపిస్తున్నారు. ఒకవైపు మంత్రి స్థాయి నుంచి సర్పంచుల స్థాయి వరకు ప్రజాప్రతినిధుల గౌరవం, స్థానిక పాలన ప్రాధాన్యత గురించి గొప్పలు చెబుతున్న ప్రభుత్వం, మరోవైపు గ్రామ సర్పంచులను ప్రభుత్వ కార్యక్రమాలకు దూరంగా ఉంచడం ఎంతవరకు సమంజసమని బీఆర్ఎస్ సర్పంచులు ప్రశ్నిస్తున్నారు.గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాల్సిన అధికారులు ఇలాంటి వ్యవహారాలకు పాల్పడటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల సొంతింటి కల నెరవేర్చే ప్రతిష్టాత్మక కార్యక్రమం కాగా, దాని ప్రారంభోత్సవాల్లోనే ప్రజాప్రతినిధుల మధ్య విభేదాలు, ఆహ్వానాల వివాదాలు తలెత్తడం ప్రభుత్వ పాలన తీరుపై విమర్శలకు తావిస్తోంది. ఈ ఘటనపై ఉన్నతాధికారులు స్పందించి, స్థానిక ప్రజాప్రతినిధులకు గౌరవం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచులు డిమాండ్ చేస్తున్నారు.

రుకుల పాఠశాలలో మళ్లీ జూనియర్లపై కట్టెలతో సీనియర్ల దాడి, ముగ్గురికి తీవ్ర గాయాలు



రాజాపేట : యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సీనియర్ విద్యా ర్థుల దాడులు ఆగడం లేదు. గతంలో జూనియర్లపై బ్యాట్లు, వికెట్లతో దాడి చేసిన ఘటన మరువక ముందే మరోసారి ఎనిమిదో తరగతి విద్యార్థులపై పదో తరగతి విద్యార్థులు కట్టెలతో దాడి చేశారు. ఎన్సీసీ పరేడ్‌కు షూలు వేసుకురాలేదనే కారణంతో ముగ్గురు విద్యార్థులను చితకబాదడంతో కాళ్లు, చేతులు, నడుము భాగాల్లో గాయాలయ్యాయి. నవంబర్ 16న సోమవారం సాయంత్రం జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.రాజాపేట గురుకులానికి చెందిన ముగ్గురు విద్యార్థులు ఈ దాడిలో గాయపడ్డారు. గతంలోనూ ఇలాంటి ఘటన చోటుచేసుకోగా మరోసారి దాడి జరగడం పాఠశాల పర్యవేక్షణ తీరుపై ప్రశ్నలు రేకెత్తిస్తోంది. ఘటనపై నవంబర్ 17న క్రమశిక్షణ కమిటీ ఇరువర్గాల విద్యార్థులు, వారి తల్లిదండ్రులను పిలిపించి విచారించి కౌన్సెలింగ్ నిర్వహించింది. ఈ ఘటనపై పాఠశాల యాజమాన్యం శుక్రవారం తాజాగా పత్రికా ప్రకటన విడుదల చేసింది. నవంబర్ 17న క్రమశిక్షణ కమిటీ సమావేశమై సంబంధిత విద్యార్థులు, బాధితులు, వారి తల్లిదండ్రులను విచారించినట్లు వెల్లడించింది.వారం రోజుల పాటు సస్పెండ్
అనంతరం దాడికి పాల్పడిన ముగ్గురు పదో తరగతి విద్యార్థులను వారం రోజుల పాటు సస్పెండ్ చేయాలని నిర్ణయించి, తల్లిదండ్రులతో కలిసి ఇంటికి పంపించినట్లు తెలిపారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, పరస్పర గౌరవం, సోదరభావం పెంపొందించడమే లక్ష్యమని, క్రమశిక్షణ విషయంలో ఎలాంటి ఉపేక్ష ఉండదని స్పష్టం చేసింది. అయితే గురుకులంలో వరుసగా ఇలాంటి ఘటనలు చోటుచేసుకోవడంపై తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, గత ఘటనపైనా సమీక్షించి విద్యార్థుల భద్రతకు పటిష్ఠ చర్యలు చేపట్టాలని కోరుతున్నారు..

సీఎం హుందాతనాన్ని కాపాడుకోవాలి : ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



గజ్వేల్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధిపేట పర్యటనలో ప్రజా సమస్యలు, అభివృద్ధి కార్యక్రమాలపై మాట్లాడకుండా కేసీఆర్, హరీశ్ రావు, వారి కుటుంబంపై వ్యక్తిగత విమర్శలకే ప్రాధాన్యం ఇవ్వడం దురదృష్టకరమని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి విమర్శించారు. సీఎం పర్యటనతో తమ ప్రాంతానికి అభివృద్ధి, సంక్షేమ పథకాలకు నిధులు వస్తాయని, పెండింగ్ ప్రాజెక్టు కాలువలకు మోక్షం కలుగుతుందని, రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా, రైతుబంధు అందుతాయని, రోడ్లు బాగుపడతాయని ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని అన్నారు. కానీ రేవంత్ రెడ్డి మాత్రం తిట్ల పురాణంతో సరిపెట్టారని మండిపడ్డారు.గజ్వేల్‌లో బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఒంటేరు ప్రతాప్ రెడ్డితో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో జిల్లాల పర్యటనకు వచ్చినప్పుడు ముందుగా స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో మాట్లాడి ప్రాంతంలోని సమస్యలను తెలుసుకునేవారని గుర్తు చేశారు. విద్యుత్, సాగునీరు, రోడ్లు, అభివృద్ధి పనులకు సంబంధించిన సమస్యలను సభలో ప్రస్తావించి, అవసరమైన నిధులు వెంటనే మంజూరు చేసేవారని తెలిపారు.కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమ పథకాల స్క్రిప్ట్‌తో వస్తే.. రేవంత్ రెడ్డి విమర్శలు, వ్యక్తిగత దూషణల స్క్రిప్ట్‌తో వసు?నారని ఎద్దేవా చేశారు. కానీ సీఎం స్థాయిలో ఉన్న వ్యక్తి మాట్లాడే మాటలకు ఒక హుందాతనం ఉండాలని, దిగజారుడు వ్యాఖ్యలు చేయడం వల్ల ముఖ్యమంత్రి పదవికే గౌరవం తగ్గుతుందని అన్నారు. ఎక్కడికి వెళ్లినా కేసీఆర్ కుటుంబాన్ని విమర్శించడం మానుకోవాలని, ప్రజలు ఇలాంటి వ్యాఖ్యలను హర్షించడం లేదని పేర్కొన్నారు.
తన సొంత పార్టీ ఎమ్మెల్యేలే ప్రభుత్వంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వ పనితీరుపై వ్యాఖ్యలు చేస్తున్నారని, ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి నిధులు విడుదల కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారని గుర్తు చేశారు. సొంత పార్టీ ఎమ్మెల్యేల సమస్యలు పరిష్కరించలేని ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నాయకుల వెంట పడటం ఏమిటని ప్రశ్నించారు.
కేసీఆర్ కుటుంబంపై చేసిన
వ్యాఖ్యల ను తీవ్రంగా ఖండిస్తున్నామని, రేవంత్ రెడ్డి తన మాటతీరును మార్చుకోవాలని సూచించారు.

రేవంత్ రెడ్డి మానసిక స్థితి సరిగా ఉందో లేదో అర్థం కావడం లేదు : వేముల ప్రశాంత్ రెడ్డి



హైదరాబాద్, నవంబర్ 20:రేవంత్ రెడ్డి మానసిక స్థితి సరిగా ఉందో లేదో అర్థం కావడం లేదు లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. మొన్న సిరిసిల్ల పోయి అక్కడ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తాను అన్నాడు. నిన్న సిద్దిపేట పోయి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తాను అంటున్నాడు నీ కేబినెట్‌లోనే 3 మంత్రి పదవులు ఖాళీగా ఉన్నాయి. ముందు అవి నింపు అని ఎద్దేవా చేశారు.ముందు అవి ఇవ్వడానికే నీకు లాగు తడుస్తుంది. ఎవరికి ఇస్తే ఏ ఎమ్మెల్యే వెళ్లిపోతాడో అని భయపడుతున్నావు నీ కేబినెట్‌లో ఉన్న మంత్రి పదవులే నీకు నింపడం చేత కావడం లేదన్నారు.రెండేళ్ల తర్వాత నువ్వు గెలుస్తావో గెలవవో తెలియని ఎన్నికల్లో మంత్రి పదవి ఇస్తానని తుపాకి రాముడి మాటలు చెప్తున్నావు. ప్రజలే నీకు బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

కాంగ్రెస్ మంత్రులకు కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి రిక్వెస్ట్



హైదరాబాద్, నవంబర్ 20: సొంతపార్టీ నేతలపై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రాన్ని దొంగలకు, పెట్టుబడిదారులకు, కాంట్రాక్టర్లకు దోచిపెట్టకండి అంటూ మంత్రులకు ఎమ్మెల్యే రిక్వెస్ట్ చేశారు. పదేళ్లలో కేసీఆర్ ప్రభుత్వం లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేసిందని విమర్శించారు. కనీసం కాంగ్రెస్ మంత్రులైనా నిజాయితీగా పాలన చేయాలని హితవుపలికారు. పేదలకు సంక్షేమ పథకాలు, అభివృద్ధి విషయంలో న్యాయంగా వ్యవహరించాలన్నారు.ప్రభుత్వానికి మంచి బుద్ధిని ప్రసాదించాలని అయ్యప్ప స్వామిని వేడుకుంటున్నానని ఎమ్మెల్యే అన్నారు. అహంకారంతో మాట్లాడటం మానేసి మంచిగా పాలనచేయాలన్నారు. మంచి పాలన అందిస్తే ప్రజలు మళ్లీ ఆశీర్వదిస్తారని తెలిపారు. 'ప్రతిపక్షాలపై విరుచుకుపడటం కాదు.. మీరిచ్చిన హామీలేంటి? ఇప్పుడు చేస్తున్నదేంటి?' అని ప్రశ్నించారు. నిజాయితీగా, అవినీతి లేకుండా పాలన చేస్తున్నారా లేదా అనేది ఒక్కసారి గుండె మీద చేయి వేసుకుని ఆత్మపరిశీలన చేసుకోవాలంటూ రాష్ట్ర మంత్రులను ఉద్దేశించి ఎమ్మెల్యే రాజ్‌గోపాల్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు.

మండిపోతున్న కూరగాయల ధరలు



మహబూబాబాద్: కూరగాయల ధరలు మండిపోతున్నాయి. గత 15రోజుల్లో వాటిరేట్లు రెండింతలయ్యాయి. దీంతో పేదలు, మధ్య తరగతి వారు కొనడానికి విలవిల్లాడుతున్నారు. ఇప్పటికే బియ్యం ధరలు, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశన్నంటడంతో పాటు కూరగాయల రేట్లు అధికమవడంతో పేదలపై ఆర్థిక భారం పడుతోంది. తెలంగాణలో ఎల్‌నినో ప్రభావం, ఆంధ్రప్రదేశ్‌లో తుఫాన్‌తో నేపథ్యంలో దిగుబడులు భారీగా తగ్గాయి. ఒకప్పుడు కూరగాయల మార్కెట్‌కు రూ.100 తీసుకువెళ్తే చేతి సంచి నిండేది.. ఇప్పుడు రూ.500 తీసుకుపోయిన సంచి నిండక పోగా, వారం గడవక పాయే అని వాపోతున్నారు.తెలంగాణ రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో భూగర్భజలాలు అడుగంటి పోవడంతో కూరగాయల పంటలు గతంలో కంటే తక్కువగా సాగు చేయడం వేసిన పంటలు కూడా చేతికందకుండా ఎండి పోయాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వరుస తుపాన్‌లతో పంటలు దెబ్బతిని అక్కడా దిగుబడి దక్కడంతో ఒక్కసారిగా కూరగాయల ధరలకు రెక్కలొచ్చి సామాన్యుడి నడ్డి విరుస్తున్నాయి. నిత్యావసర సరుకులతో పాటు కూరగాయలు, ఇలా అన్నింటి ధరలు పెరుగుతుండడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు.తెలంగాణలో ఎల్‌నినో.. ఏపీలో తుఫాన్ ప్రభావంతో..ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో ఇప్పటికే 365 కరువు మండలాలను ప్రకటించగా, మహబూబాబాద్ జిల్లాలో ఏడింటిని కరువు మండలాలుగా ప్రకటించిన సంగతి తెలిసిందే! తెలంగాణ వ్యాప్తంగా ఎల్‌నినో ప్రభావంతో భూగర్భజలాలు అడుగంటి వర్షాలు సరిగా కురవక లోటు వర్షపాతం నమోదు కావడంతో చెరువులు, కుంటలు, వ్యవసాయ బావులు, బోర్లలో నీటిమట్టం తగ్గిపోయి పంటలు వేయలేకపోయారు. కాస్తకూస్తో వేసిన పంటలు సైతం ఎండిపోయి చేతికందకుండా పోయాయి. దీంతో రైతులు చేసేదేమి లేక ఆకాశం వైపు ఎదురు చూస్తూ కూర్చున్నప్పటికీ వరుణ దేవుడు కరుణించకపోవడంతో వర్షాలు కురవక పంటలు పూర్తిగా దెబ్బతిన దిగుబడులు తగ్గిపోయాయి.ష్ట్రఅన2.3.యజూస్ట్రఈ క్రమంలో కూరగాయల వ్యాపారులు ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, చుట్టుపక్కల ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుని అమ్ముతున్నారు. ఏపీలో సైతం వరుస తుఫాన్‌లతో పంటలు పూర్తిగా దెబ్బతిని కూరగాయల ధరలు ఒక్కసారిగా అమాంతం పెరగడంతో కూరగాయల ధరలు రెట్టింపు ధరలు పలుకుతున్నాయి. దీంతో మార్కెట్‌కు వచ్చిన వినియోగదారుల జేబులకు చిల్లులు పడుతున్నాయి.బియ్యం, నిత్యావసర సరుకుల ధరలు పెరిగి ఆర్థిక భారం మోస్తుంటే మళ్లీ కూరగాయల ధరలు విపరీతంగా పెరగడంతో సామన్య, మధ్య తరగతి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రోజువారీ కూలీ చేసేవారు, చిరు ఉద్యోగులు, సన్నకారు రైతులు ఆర్థికంగా ఇబ్బందు లు పడుతూ అప్పులు చేస్తున్నారు. ఇంటి అద్దె లు మొదలుకుని అన్నింటి వస్తువుల ధరలు పెరిగి పోవడంతో చాలీచాలనీ వేతనాలతో సతమతమవుతున్నారు. సామాన్య, మధ్యతరగతి వర్గాల్లో ఇంటిల్లి పాది కష్ట పడితే తప్ప పూటగడవని పరిస్థితి నెలకొంది. గతంలో కూరగాయలకు రోజూరూ.50 వెచ్చిస్తే సరిసోయేదని.. పెరగిన ధరలతో రోజూ ఒక్క కూరగాయలకే రూ.100 ఖర్చు చేయాల్సి వస్తోంది. ఇలా నెలకు రూ.3 వేలు కేటాయిస్తున్నారు.నిత్యావసర సరుకులు, బియ్యం, ఇతరత్రా వస్తువులు ఎలా కొనుగోలు చేసేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే ఎల్‌నినో ప్రభావంతో ముున్ముందు కుటుంబాలు గడిచేది ఎలా అని ఆందోళన చెందుతున్నారు. కూరగాయల ధరల పెరుగుదలతో కొనుగోలు స్థోమత లేని పేదలు పచ్చటి మెతుకులతో పూట గడుపుతున్నారంటే అతిశయోక్తి కాదు.

హైదరాబాద్ డాక్టర్ శివరంజని కృషి.. రూ.9 కోట్ల మెడిసిన్ రూ.2.5 లక్షలకే, ఏడుగురు చిన్నారులకు ఉచిత చికిత్స



హైదరాబాద్ : హైదరాబాద్ డాక్టర్ శివరంజని కృషితో అరుదైన జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్న ఏడుగురు చిన్నారులకు ఉచిత చికిత్స అందనుంది. ఈ వ్యాధి చికిత్సలో ఉపయోగించే మెడిసిన్ ధర ఏడాదికి రూ.9 కోట్లు ఉండగా.. తాజాగా రూ.2.5 లక్షలకు తగ్గింది. ఈనెల 30న హైదరాబాద్‌లో ఇద్దరు చిన్నారులకు, బెంగళూరులో మరో ఐదుగురికి తొలి విడత మందులు అందజేస్తారు. భవిష్యత్తులో ఈ ఔషధాన్ని భారత్‌లోనే తయారు చేసి మరింత మందికి అందుబాటులోకి తీసుకురావాలని డాక్టర్ శివరంజని లక్ష్యంగా పెట్టుకున్నారు.ఒక అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు ప్రాణాధారంగా నిలిచే ఔషధం అందుబాటులో ఉన్నా.. దాని ధర కోట్ల రూపాయల్లో ఉండటంతో తల్లిదండ్రులు చికిత్స చేయించలేని పరిస్థితి. అలాంటి కుటుంబాలకు హైదరాబాద్‌కు చెందిన పీడియాట్రిషియన్ డాక్టర్ శివరంజని సంతోష్ కొత్త ఆశలు కల్పించారు. ఆమె అవిశ్రాంత ప్రయత్నాలు, అంతర్జాతీయ సంస్థల సహకారంతో ఏడాది చికిత్సకు రూ.9 కోట్ల వరకు ఖర్చయ్యే ఔషధాన్ని సుమారు రూ.2.5 లక్షలకే అందుబాటులోకి తీసుకొచ్చారు. అంతేకాదు.. ఈ మందును అరుదైన జన్యుపరమైన వ్యాధితో బాధపడుతున్న ఏడుగురు చిన్నారులకు ఏడాది పాటు ఉచితంగా అందించనున్నారు. ఈనెల 30వ తేదీ నుంచి ఈ మందుల పంపిణీ ప్రారంభం కానుంది.నెదర్లాండ్స్‌కు చెందిన ఫార్మాస్యూటికల్ అకౌంటబిలిటీ ఫౌండేషన్ (పీఏఎఫ్), ది హేగ్‌లోని ట్రాన్స్‌వాల్ ఫార్మసీ సహకారం తీసుకున్నారు. ఈ మెడిసిన్‌లోని క్రియాశీల పదార్థాన్ని ఉపయోగించి ఫార్మాస్యూటికల్ కాంపౌండింగ్ విధానంలో ప్రత్యామ్నాయ ఫార్ములేషన్‌ను రూపొందించారు. దీంతో ఏడాది చికిత్సకు ఒక్కో చిన్నారికి సుమారు రూ.2.5 లక్షల ఖర్చుతో ఈ మందును అందించే అవకాశం ఏర్పడింది.డాక్టర్ శివరంజని వద్ద చికిత్స పొందుతున్న అరవ్ అనే చిన్నారికి ఏహెచ్‌డీఎస్ ఉన్నట్లు నిర్ధారణ కావడంతో ఈ ప్రయత్నం మొదలైంది. ఆ బిడ్డకు మందు అందించేందుకు తల్లి పవిత్ర సిరోల్కర్ తీవ్రంగా శ్రమించారు. జర్మనీ నుంచి కేవలం ఒక నెలకు సరిపడా మందుల కోసం రూ.12 లక్షల నుంచి రూ.13 లక్షల వరకు సమకూర్చాల్సి వచ్చింది.

మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్ ఇళ్లలో ఈడీ సోదాలు.. రూ.40.96 కోట్ల ధాన్యం పక్కదారి పట్టించినట్లు ఆరోపణలు



ఖానాపూర్ : మాజీ ఎమ్మెల్యే రేఖానాయక్ ఇళ్లపై ఈడీ దాడులు నిర్వహించింది. కస్టమ్ మిల్లింగ్ రైస్ వ్యవహారంలో సోదాలు చేపట్టింది. ఆమె రైస్ మిల్లుకు ప్రభుత్వం కేటాయించిన ధాన్యంలో భారీగా నిల్వలు లెక్కల్లో తేలలేదని పౌరసరఫరాల శాఖ ఆరోపించింది. మొత్తం రూ.40.96 కోట్ల విలువైన 9,639 టన్నుల ధాన్యం పక్కదారి పట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. విజిలెన్స్ తనిఖీల తర్వాత ఖానాపూర్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన కేసు ఆధారంగా మనీలాండరింగ్ కోణంలో దర్యాప్తు చేపట్టిన తెలంగాణలో మరో కీలక రాజకీయ పరిణామం చోటుచేసుకుంది. నిర్మల్ జిల్లా ఖానాపూర్ మాజీ ఎమ్మెల్యే అజ్మీరా రేఖానాయక్‌కు సంబంధించిన కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) వ్యవహారంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) రంగంలోకి దిగింది. రూ.40.96 కోట్ల విలువైన ధాన్యం పక్కదారి పట్టినట్లు వచ్చిన ఆరోపణలపై శుక్రవారం ఉదయం ఖానాపూర్, హైదరాబాద్‌లో రేఖా నాయక్‌కు సంబంధించిన 2 ప్రాంతాల్లో ఈడీ అధికారులు ఏకకాలంలో సోదాలు చేపట్టారు. ఆమె రైస్ మిల్లుకు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ధాన్యం, బియ్యం నిల్వలు, సరఫరా వివరాలతో పాటు కీలక రికార్డులను పరిశీలిస్తున్నారు.ఖానాపూర్ మండలం సత్తెనపల్లిలో రేఖానాయక్‌కు చెందిన ఏఆర్ఎస్ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లు ఉంది. ఈ మిల్లుకు రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కేటాయించి.. మిల్లింగ్ అనంతరం నిర్ణీత పరిమాణంలో బియ్యాన్ని తిరిగి ప్రభుత్వానికి అప్పగించేలా ఒప్పందాలు చేసుకుంది.

సిరాజ్ ఎంపికపై రాజకీయ దుమారం



మతం పేరుతో పక్కనపెట్టారన్న కాంగ్రెస్ ఎంపీ.. ఆరోపణలను ఖండించిన బీజేపీ

న్యూఢిల్లీ: భారత క్రికెట్ జట్టులో హైదరాబాద్‌కు చెందిన స్టార్ పేసర్ మహమ్మద్ సిరాజ్‌కు చోటు దక్కకపోవడం రాజకీయ వివాదానికి దారితీసింది. న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టు మ్యాచ్‌లో సిరాజ్‌ను తుది జట్టులోకి తీసుకోకపోవడంపై కాంగ్రెస్ ఎంపీ ఇమ్రాన్ మసూద్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. మంచి ప్రదర్శన చేస్తున్నప్పటికీ సిరాజ్‌ను ఎంపిక చేయకపోవడానికి ఆయన పేరే కారణమై ఉండవచ్చని, మతపరమైన వివక్ష జరిగిందని ఆరోపించారు.సిరాజ్ గతంలో జట్టుకు ఎన్నో విజయాలు అందించారని, కీలక సమయాల్లో వికెట్లు తీసి తన ప్రతిభను నిరూపించుకున్నారని మసూద్ పేర్కొన్నారు. మంచి ప్రదర్శన ఉన్నప్పటికీ జట్టులో స్థానం కల్పించకపోవడం వెనుక వివక్ష ఉందని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి.**బీజేపీ తీవ్ర అభ్యంతరం** కాంగ్రెస్ ఎంపీ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు తీవ్రంగా స్పందించారు. క్రికెట్‌లో మతాన్ని తీసుకురావడం సరికాదని, ఆటగాళ్ల ఎంపిక ప్రతిభ, జట్టు అవసరాలు, పరిస్థితుల ఆధారంగా జరుగుతుందని స్పష్టం చేశారు. సిరాజ్‌ను ఎంపిక చేయకపోవడాన్ని మతపరమైన వివక్షగా చిత్రీకరించడం ద్వారా కాంగ్రెస్ రాజకీయ ప్రయోజనాలు పొందాలని చూస్తోందని విమర్శించారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు సైతం కులం, మతం ఆధారంగా ఎవరికీ అవకాశాలు నిరాకరించడం లేదని పేర్కొన్నారు. **క్రికెట్ దిగ్గజాల అసంతృప్తి** సిరాజ్‌కు తుది జట్టులో చోటు కల్పించకపోవడంపై మాజీ క్రికెటర్లు సునీల్ గవాస్కర్, రవిశాస్త్రి కూడా అసంతృప్తి వ్యక్తం చేశారు. సిరాజ్ అనుభవం, బౌలింగ్ సామర్థ్యం, పోరాట పటిమను పరిగణనలోకి తీసుకోవాల్సిందని అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ చక్రంలో 11 మ్యాచ్‌ల్లో 43 వికెట్లు తీసి భారత బౌలర్లలో అత్యధిక వికెట్లు సాధించిన సిరాజ్‌ను పక్కనపెట్టడం చర్చనీయాంశమైంది. **జట్టు కూర్పే కారణమన్న యాజమాన్యం** మరోవైపు భారత జట్టు మేనేజ్‌మెంట్ సిరాజ్ ఎంపిక కాకపోవడంపై వివరణ ఇచ్చింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్, బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ జట్టు అవసరాలు, పిచ్ పరిస్థితులు, బౌలర్ల సామర్థ్యాలను పరిశీలించిన తర్వాతే తుది జట్టును ఎంపిక చేసినట్లు తెలిపారు. సిరాజ్ విషయంలో ఎలాంటి సమస్య లేదని, జట్టు సమతుల్యతను దృష్టిలో ఉంచుకునే ఈ నిర్ణయం తీసుకున్నామని కోటక్ స్పష్టం చేశారు. క్రీడలను రాజకీయాలకు దూరంగా ఉంచాలి. ఆటగాళ్ల ఎంపికపై విమర్శలు చేయడం ప్రజాస్వామ్యంలో సహజమే. అయితే సరైన ఆధారాలు లేకుండా మతపరమైన వివక్ష ఆరోపణలు చేయడం క్రీడా స్ఫూర్తికి మంచిది కాదు. అదే సమయంలో ప్రతిభావంతులైన ఆటగాళ్లకు తగిన గుర్తింపు, అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత జట్టు యాజమాన్యంపై ఉంది. దేశం తరఫున ఆడే ప్రతి ఆటగాడికి మతం, ప్రాంతం, కులంతో సంబంధం లేకుండా ప్రతిభే ప్రామాణికం కావాలి. క్రికెట్ మైదానంలో భారతీయులందరినీ ఏకం చేసే జాతీయ భావనకు ప్రాధాన్యత ఇవ్వాలి.

ఆసియా కప్‌లో భారత్ ఆచితూచి అడుగు



- నేపాల్‌తో తొలి పోరులో భారత యువ ఆటగాళ్లకు పరీక్ష.. రాణించని అభిషేక్, వైభవ్

దోహా: ఆసియా కప్ రైజింగ్ స్టార్స్ టోర్నీలో భారత్-ఎ జట్టు ఆచితూచి ఆడుతోంది. శుక్రవారం నేపాల్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో భారత యువ ఆటగాళ్లకు గట్టి పరీక్ష ఎదురైంది. టాస్ గెలిచిన నేపాల్ తొలుత బౌలింగ్ ఎంచుకోవడంతో బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. స్టార్ ఓపెనర్లు అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ ఆశించిన స్థాయిలో రాణించలేకపోయారు. అభిషేక్ 13 బంతుల్లో 9 పరుగులు చేసి వెనుదిరగగా, వైభవ్ 32 బంతుల్లో 26 పరుగులు సాధించి వికెట్ కోల్పోయాడు.**నేపాల్ బౌలర్ల కట్టడి** నేపాల్ బౌలర్లు క్రమశిక్షణతో బౌలింగ్ చేస్తూ భారత బ్యాటర్లను ఒత్తిడిలోకి నెట్టారు. పిచ్‌పై బంతి నెమ్మదిగా రావడంతో భారీ షాట్లు ఆడేందుకు భారత బ్యాటర్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మూడో స్థానంలో వచ్చిన ఆయుష్ బదోని కూడా రెండు పరుగులకే పెవిలియన్ చేరడంతో భారత్ తొలి 11 ఓవర్లలోనే మూడు వికెట్లు కోల్పోయింది. దీంతో ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాల్సిన బాధ్యత కెప్టెన్ తిలక్ వర్మ, మిగతా మధ్య వరుస బ్యాటర్లపై పడింది. **యువ ఆటగాళ్లకు కీలక అవకాశం** ఈ టోర్నీ భారత యువ క్రికెటర్లకు తమ ప్రతిభను నిరూపించుకునేందుకు మంచి వేదికగా నిలుస్తోంది. కెప్టెన్ తిలక్ వర్మ నాయకత్వంలోని జట్టులో అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, రింకూ సింగ్ వంటి ప్రతిభావంతులున్నారు. గత ఏడాది సెమీఫైనల్లో బంగ్లాదేశ్-ఎ చేతిలో సూపర్ ఓవర్‌లో ఓటమి పాలైన భారత్ ఈసారి టైటిల్ సాధించాలనే లక్ష్యంతో బరిలోకి దిగింది. ముఖ్యంగా టీ20 క్రికెట్‌లో దూకుడుగా ఆడే యువ బ్యాటర్లు 50 ఓవర్ల ఫార్మాట్‌కు అనుగుణంగా తమ ఆటతీరును మార్చుకోవాల్సిన అవసరం ఉంది. **పాకిస్థాన్‌తో తదుపరి పోరు** గ్రూప్-బిలో భారత్-ఎ, నేపాల్‌తో పాటు పాకిస్థాన్-ఎ, యూఏఈ జట్లు ఉన్నాయి. నవంబర్ 22న పాకిస్థాన్-ఎతో భారత్ తలపడనుంది. ఈ పోరు జట్టుకు మరో కీలక పరీక్ష కానుంది. యువ ఆటగాళ్లు ఒత్తిడిని అధిగమించి సమష్టిగా రాణిస్తే టైటిల్ వేటలో భారత్‌కు మెరుగైన అవకాశాలుంటాయి. యువ ప్రతిభకు రైజింగ్ స్టార్స్ వేదిక మంచి అవకాశాన్ని కల్పిస్తోంది. అయితే పేరున్న ఆటగాళ్లు జట్టులో ఉండటం మాత్రమే విజయానికి సరిపోదు. పరిస్థితులకు అనుగుణంగా ఆడటం, వికెట్లను కాపాడు కోవడం, కీలక సమయాల్లో బాధ్యత తీసుకోవడం అవసరం. ముఖ్యంగా అంతర్జాతీయ స్థాయిలో అవకాశాలు అందుకోవాల నుకునే యువ క్రికెటర్లు ఈ టోర్నీని సద్వినియోగం చేసుకోవాలి.



మోదీని కలిశాక మారిన అదృష్టం!

● ప్రధాని భేటీతో మళ్లీ పరుగుల వరద.. ఫామ్‌లోకి వచ్చిన సూర్యకుమార్ యాదవ్



ముంబై: టీమిండియా స్టార్ బ్యాటర్, మాజీ టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన కెరీర్‌లో ఎదురైన ఒడిదుడుకుల గురించి ఆసక్తికర విషయాలు వెల్లడించాడు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసిన తర్వాత తన అదృష్టం మారిందని, మళ్లీ పరుగులు సాధించడం ప్రారంభించానని తెలిపాడు. ఇటీవల ఓ కార్యక్రమంలో అత్యుత్తమ ప్రతిభా పురస్కారాన్ని అందుకున్న సందర్భంగా ప్రధాని మోదీతో జరిగిన భేటీని గుర్తుచేసుకున్నాడు.**45 నిమిషాల పాటు సాగిన భేటీ** ప్రధానిని కలిసేందుకు వెళ్లినప్పుడు ఐదు లేదా పది నిమిషాలు మాత్రమే మాట్లాడతానని భావించానని, అయితే ఆ సమావేశం దాదాపు 45 నిమిషాల పాటు కొనసాగిందని సూర్యకుమార్ తెలిపాడు. ఈ భేటీలో తన కుటుంబ సభ్యులు కూడా పాల్గొన్నారని, తన జీవితంలో మధురమైన సందర్భాల్లో ఇదొకటని పేర్కొన్నాడు. ప్రధానితో మాట్లాడిన అనుభవం తనకు ఎంతో ప్రత్యేకమని వెల్లడించాడు. **ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలనే విషయంపై చర్చ** క్రికెట్‌లో ఒత్తిడిని ఎదుర్కోవడం, క్లిష్ట పరిస్థితుల్లో ప్రశాంతంగా ఉండటం గురించి ప్రధానితో చర్చించినట్లు సూర్యకుమార్ తెలిపాడు. మ్యాచ్‌ల సమయంలో ఒత్తిడిని అధిగమించడం కొన్నిసార్లు కష్టంగా ఉంటుందని, దేశ ప్రధానిగా ఎన్నో బాధ్యతలు నిర్వహిస్తూ మోదీ వాటిని ఎలా సమర్థంగా ఎదుర్కొంటారో తెలుసుకోవాలనే ఆసక్తి తనకు కలిగిందని చెప్పాడు. తాను అడిగిన ప్రశ్నలకు ప్రధాని ఓపికగా సమాధానాలు ఇచ్చారని వివరించాడు.**మళ్లీ ఫామ్‌లోకి సూర్యకుమార్** టీ20 ప్రపంచకప్ విజయం తర్వాత సూర్యకుమార్ యాదవ్ బ్యాటింగ్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. ఫామ్ కోల్పోవడంతో భారత జట్టులోనూ స్థానం కోల్పోయాడు. అయితే ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో వరుసగా రెండు అర్ధశతకాలు సాధించి తిరిగి ఫామ్‌లోకి వచ్చాడు. దీంతో మళ్లీ భారత జట్టులోకి పునరాగమనం చేస్తాడనే ఆశలు పెరిగాయి. **ఆత్మవిశ్వాసమే విజయానికి బాట** క్రీడాకారుల జీవితంలో విజయాలు, అపజయాలు సహజం. ఒక దశలో అద్భుతంగా రాణించిన ఆటగాళ్లు మరో దశలో ఫామ్ కోల్పోవచ్చు. అలాంటి సమయంలో మానసిక స్థైర్యం, ఆత్మవిశ్వాసం ఎంతో అవసరం. సూర్యకుమార్ యాదవ్ తాజా ప్రదర్శన కూడా అదే విషయాన్ని తెలియజేస్తోంది. తిరిగి తనదైన ఆటతీరుతో రాణించి జాతీయ జట్టులో స్థానం సంపాదించడమే ఇప్పుడు అతడి ముందున్న లక్ష్యం.

ఢిల్లీ క్యాపిటల్స్‌కు మహేళ జయవర్ధనే...

క్రికెట్ డైరెక్టర్‌గా శ్రీలంక మాజీ కెప్టెన్ నియామకం.. 2027 మహిళల ప్రీమియర్ లీగ్‌పై ప్రత్యేక దృష్టి



న్యూఢిల్లీ: శ్రీలంక క్రికెట్ దిగ్గజం, మాజీ కెప్టెన్ మహేళ జయవర్ధనే ఢిల్లీ క్యాపిటల్స్ క్రికెట్ డైరెక్టర్‌గా నియమితులయ్యారు. 2027 మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) సీజన్‌కు ముందు ఈ నియామకం జరిగింది. జట్టు వ్యూహరచన, ప్రతిభావంతులైన క్రీడాకారిణుల గుర్తింపు, ఆటగాళ్లు, కోచింగ్ సిబ్బంది అభివృద్ధి వంటి కీలక బాధ్యతలను ఆయన పర్యవేక్షించనున్నారు. మహిళా క్రికెట్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌ను మరింత బలోపేతం చేయడమే ఈ నియామకం ప్రధాన లక్ష్యంగా కనిపిస్తోంది. **అంతర్జాతీయ అనుభవం.. విజయవంతమైన నాయకత్వం** మహేళ జయవర్ధనే అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యుత్తమ బ్యాటర్లలో ఒకరిగా గుర్తింపు పొందారు. శ్రీలంక తరఫున 149 టెస్టులు, 448 వన్డేలు ఆడి వరుసగా 11,814, 12,650 పరుగులు సాధించారు. 2014లో శ్రీలంక టీ20 ప్రపంచకప్ విజేతగా నిలిచిన జట్టులో ఆయన కీలక సభ్యుడిగా ఉన్నారు. ఆటగాడిగా మాత్రమే కాకుండా కెప్టెన్‌గా, కోచ్‌గా కూడా విశేష అనుభవం సంపాదించారు. **ముంబై ఇండియన్స్‌కు మూడు టైటిళ్లు** కోచింగ్ రంగంలోనూ జయవర్ధనే తనదైన ముద్ర వేశారు. ముంబై ఇండియన్స్ ప్రధాన కోచ్‌గా వ్యవహరించిన సమయంలో 2017, 2019, 2020 సంవత్సరాల్లో మూడు ఐపీఎల్ టైటిళ్లను సాధించడంలో కీలక పాత్ర పోషించారు. టీ20 క్రికెట్‌లో జట్టు నిర్మాణం, ఆటగాళ్ల ఎంపిక, వ్యూహాత్మక నిర్ణయాల్లో ఆయనకు మంచి అనుభవం ఉంది. ఈ అనుభవం ఢిల్లీ క్యాపిటల్స్ మహిళల జట్టుకు ఉపయోగపడుతుందని ఫ్రాంచైజీ యాజమాన్యం ఆశిస్తోంది. **టైటిల్ లక్ష్యంగా ఢిల్లీ క్యాపిటల్స్** ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్య ప్రతినిధులు మహేళ నియామకంపై సంతోషం వ్యక్తం చేశారు. ఆయన అనుభవం, ఆధునిక క్రికెట్‌పై అవగాహన జట్టుకు కొత్త దిశానిర్దేశం చేస్తాయని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రతిభావంతులైన క్రీడాకారిణులు ఉన్న జట్టులో మరింత నిలకడ తీసుకురావడం, ఆటతీరును మెరుగుపరచడం తన ప్రధాన లక్ష్యమని మహేళ తెలిపారు. డబ్ల్యూపీఎల్‌లో ఇప్పటివరకు నాలుగుసార్లు రన్నరప్‌గా నిలిచిన ఢిల్లీ క్యాపిటల్స్ మహిళల జట్టు వచ్చే సీజన్‌లో తొలి టైటిల్ సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. **మహిళా క్రికెట్‌కు కొత్త బలం** ప్రపంచ వ్యాప్తంగా మహిళా క్రికెట్‌కు ఆదరణ పెరుగుతున్న నేపథ్యంలో అనుభవజ్ఞులైన మాజీ క్రికెటర్లకు కీలక బాధ్యతలు అప్పగించడం ప్రాధాన్యత సంతరించు కుంది. ఆటగా ళ్లలో నైపుణ్యాన్ని పెంపొందించడం, యువ ప్రతిభను వెలికితీయడం, మెరుగైన శిక్షణా విధా నాలను అమలు చేయడం ద్వారా జట్ల స్థాయిని పెంచవచ్చు. మహేళ జయవర్ధనే వంటి అనుభవజ్ఞుడి నాయకత్వం ఢిల్లీ క్యాపిటల్స్ మహిళల జట్టుకు ఎంతవరకు విజయాలను

బాల్ టాంపరింగ్ వివాదం మళ్లీ రగిల్చిన ఖవాజా!

ఆత్మకథలో సంచలన విషయాలు.. తీవ్రంగా స్పందించిన ఫ్యానీ డివిలియర్స్

స్పోర్ట్స్ డెస్క్: ఆస్ట్రేలియా క్రికెట్‌ను కుదిపేసిన 2018 బాల్ టాంపరింగ్ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. మాజీ ఆస్ట్రేలియా క్రికెటర్ ఉస్మాన్ ఖవాజా తన ఆత్మకథ 'సబర్'లో వెల్లడించిన విషయాలు క్రికెట్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ వ్యవహారంపై దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ ఫ్యానీ డివిలియర్స్ ఘాటుగా స్పందించినట్లు వార్తలు వెలువడ్డాయి. **ఆత్మకథలో సంచలన వ్యాఖ్యలు** 2018లో దక్షిణాఫ్రికాతో కేప్‌టౌన్‌లో జరిగిన టెస్టు మ్యాచ్ సందర్భంగా ఆస్ట్రేలియా ఆటగాడు కామెరాన్ బాన్‌క్రాఫ్ట్ ఇసుక కాగితంతో బంతి స్వభావాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తూ కెమెరాలకు చిక్కాడు. ఈ ఘటన అప్పట్లో ప్రపంచ క్రికెట్‌లో పెను సంచలనం సృష్టించింది. అప్పటి కెప్టెన్ స్టీవ్ స్మిత్, వైస్ కెప్టెన్ డేవిడ్ వార్నర్‌కు ఏడాది పాటు నిషేధం విధించగా, బాన్‌క్రాఫ్ట్‌పై తొమ్మిది నెలల నిషేధం పడింది.అయితే ఈ ఘటనలో కేవలం ముగ్గురికే సంబంధం ఉందన్న అప్పటి అధికారిక వాదనను ఖవాజా తన ఆత్మకథలో ప్రశ్నించాడు. జట్టులోని చాలామందికి బంతి ఆకారాన్ని మార్చే ప్రయత్నాల గురించి తెలుసని, డ్రెస్సింగ్‌రూమ్‌లో ఈ అంశంపై చర్చలు జరిగాయని పేర్కొన్నాడు. తాను స్వయంగా బంతిని దెబ్బతీయలేదని, కానీ జరుగుతున్న విషయాలు తనకు తెలుసని అంగీకరించాడు. జట్టుగా అందరూ బాధ్యత తీసుకోవాల్సి ఉండగా, ముగ్గురిపైనే నింద పడటం సరికాదన్నది ఆయన అభిప్రాయం. **సహచరులపై నమ్మకద్రోహమా?** ఖవాజా వెల్లడించిన విషయాలు క్రికెట్ వర్గాల్లో భిన్నాభిప్రాయాలకు దారితీశాయి. ఈ నేపథ్యంలో ఫ్యానీ డివిలియర్స్ ఆయన వ్యాఖ్యలను తీవ్రంగా తప్పుబట్టినట్లు ఆంధ్రజ్యోతి కథనం పేర్కొంది. ఆత్మకథ ద్వారా పాత వివాదాన్ని మళ్లీ తెరపైకి తీసుకురావడం, సహచర ఆటగాళ్లను వివాదంలోకి లాగడం సరైన చర్య కాదన్న విమర్శలు వ్యక్తమయ్యాయి. జట్టు అంతర్గత విషయాలను బహిరంగంగా వెల్లడించడం ద్వారా సహచరుల నమ్మకాన్ని దెబ్బతీశారన్న అభిప్రాయాలు వినిపించాయి.**ఖవాజా వివరణ** తన వ్యాఖ్యలపై వస్తున్న విమర్శలకు ఖవాజా కూడా స్పందించాడు. తాను ఎవరినీ ఇబ్బందుల్లోకి నెట్టాలని ప్రయత్నించలేదని స్పష్టం చేశాడు. ఈ ఘటనలో తనతో పాటు పర్యటనలో పాల్గొన్న వారందరూ బాధ్యత తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలిపాడు. నిషేధానికి గురైన ముగ్గురు ఆటగాళ్లు మిగతావారి తరఫున కూడా శిక్ష అనుభవించారని, వారికి న్యాయం జరగాలన్నదే తన ఉద్దేశమని వివరించాడు. **మళ్లీ చర్చకు వచ్చిన ఎనిమిదేళ్ల నాటి ఘటన** ఎనిమిదేళ్ల క్రితం ముగిసినట్లు భావించిన బాల్ టాంపరింగ్ వివాదం ఖవాజా ఆత్మకథతో మరోసారి చర్చనీయాంశమైంది. అప్పట్లో క్రికెట్ ఆస్ట్రేలియా నిర్వహించిన విచారణలో వెల్లడైన అంశాలు, ఇప్పుడు ఖవాజా చెబుతున్న విషయాల మధ్య వ్యత్యాసాలు కొత్త ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఆటగాళ్ల మధ్య పరస్పర ఆరోపణలు, పాత జట్టు వ్యవహారాలపై భిన్నమైన వాదనలు ఆస్ట్రేలియా క్రికెట్‌లో మరోసారి కలకలం రేపుతున్నాయి.





విజయ్ సేతుపతి రూట్లో నస్లెన్

'ప్రేమలు'లో అమాయకమైన లవర్ బాయ్‌గా కనిపించిన నస్లెన్ ఇప్పుడు సూర్యకే విలన్‌గా మారిపోయారు. 'సీన్' సినిమాలో ఈశ్వరన్ పాత్రతో తనలోని మరో యాంగిల్ చూపించారు. అంతకుముందు 'లోకా'లో కళ్యాణి ప్రియదర్శన్‌తో కలిసి నటించారు. ఇప్పుడు 'బ్యాచిలర్ పార్టీ డ్యూక్స్'లోనూ పెద్ద తారాగణంతో స్క్రీన్ షేర్ చేసుకున్నారు. హీరోగా మంచి క్రేజ్ వచ్చినా సోలో సినిమాల కోసమే ఎదురుచూడకుండా ఇలా విభిన్నమైన పాత్రలు ఎంచుకుంటున్న తీరు చూస్తుంటే విజయ్ సేతుపతి గుర్తుకొస్తున్నారు. విజయ్ సేతుపతి కూడా తన కెరీర్‌లో హీరో పాత్రలకే పరిమితం కాలేదు. '96'లో ప్రేమికుడిగా మెప్పించిన ఆయన 'విక్రమ్ వేద', 'మాస్టర్', 'విక్రమ్', 'జవాన్' సినిమాల్లో నెగెటివ్ పాత్రలతో అదరగొట్టారు. మరోవైపు 'మహారాజ'తో సోలో హీరోగానూ భారీ విజయం అందుకున్నారు. స్టార్ హీరోలతో కలిసి నటించడానికి ఎప్పుడూ వెనకాడలేదు. పాత్ర నచ్చితే తన ఇమేజ్ గురించి పెద్దగా పట్టించుకోకుండా సినిమాలు చేయడం సేతుపతికి బాగా కలిసొచ్చింది. ఇప్పుడు నస్లెన్ కూడా దాదాపు అలాంటి రూట్‌లోనే వెళ్తున్నారు. 'ప్రేమలు'తో యువతలో మంచి ఫాలోయింగ్ సంపాదించిన తర్వాత వరుస ప్రేమకథలు చేసే అవకాశం ఉన్నా, సూర్య 'సీన్'లో సైకో కిల్లర్ పాత్రకు ఓకే చెప్పారు. దర్శకుడు జీతూ మాధవన్ కూడా నస్లెన్ లాంటి యంగ్ హీరో ఈ పాత్రకు అంగీకరిస్తారా అని మొదట అనుకున్నారట. కానీ నస్లెన్ తన కొత్త ఇమేజ్‌ను వదిలి ఇంత డార్క్ క్యారెక్టర్ చేయడం విశేషం. అయితే విజయ్ సేతుపతి జర్నీలో నస్లెన్ నేర్చుకోవాల్సిన మరో విషయం కూడా ఉంది. ఒక దశలో సేతుపతికి విలన్ ఆఫర్లు ఎక్కువయ్యాయి. స్టార్ హీరోల సినిమాల్లో తన సన్నివేశాలు ఎడిటింగ్‌లో తగ్గిపోయిన సందర్భాలున్నాయని కూడా చెప్పారు. దీంతో కొంతకాలం విలన్ పాత్రలకు దూరంగా ఉండాలని నిర్ణయించుకున్నారు. నస్లెన్ కూడా వరుసగా పెద్ద హీరోల సినిమాల్లో విలన్ పాత్రలు చేస్తే, హీరోగా సంపాదించుకున్న గుర్తింపు కంటే నెగెటివ్ క్యారెక్టర్లకే డిమాండ్ పెరిగే ఛాన్స్ ఉంది.

పండంటి మగబిడ్డకు జన్మనిచ్చిన సమంత..



ప్రముఖ నటి సమంత మాతృత్వపు మధురిమలను ఆస్వాదిస్తున్నారు. ఆమె పండంటి మగబిడ్డకు జన్మనిచ్చారు. ఈ విషయాన్ని సమంత, ఆమె భర్త, ప్రముఖ దర్శకుడు రాజ్ నిడిమోరు స్వయంగా సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు.బాబు చిన్ని వేళ్లు సమంత వేలిని పట్టుకున్న అపురూపమైన చిత్రాన్ని పంచుకుంటూ తమ కుమారుడి పేరును 'దేవ్ నిడిమోరు'గా ఖరారు చేసినట్లు ప్రకటించారు. 2026 నవంబరు 19న తమ బాబు జన్మించాడని, ఈ సమయం తమ జీవితంలోనే అత్యంత ఆనందకరమైన క్షణమని ఈ జంట భావోద్వేగంతో రాసుకొచ్చారు.బాబు రాకకు ముందే, నవంబరు 17న వీరి ఇంట్లో కుటుంబ సభ్యుల సమక్షంలో సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. తల్లీబిడ్డల ఆరోగ్యం, సుఖ ప్రసవం కోసం 'మాతృ శిశు మంగళ ఆశీర్వాదం' పేరుతో వేడుక జరిగింది. ఈ పూజలో సమంత ఎరుపు రంగు సాంప్రదాయ దుస్తుల్లో మెరవగా, రాజ్ క్రీమ్ కలర్ కుర్తా, తెల్లటి పైజామాలో కనిపించారు. కుటుంబ పెద్దల ఆశీర్వాదం తీసుకుంటూ, శ్రీసూక్తం, గాయత్రీ దేవి హోమంలో వారు పాల్గొన్నారు.ఈ వేడుక విశేషాలను రాజ్ సోదరి సోషల్ మీడియాలో పంచుకున్నారు. కుటుంబంలోని పిన్నమ్మలు, పెద్దమ్మలు అందరూ ఒకచోట చేరి సమంతకు, పుట్టబోయే బిడ్డకు దీవెనలు అందించారని ఆమె పేర్కొన్నారు. పద్మశ్రీ శోభారాజు ప్రత్యేకంగా స్వరపరిచిన గీతాన్ని కుటుంబ సభ్యులు ఆలపించి వేడుకను మరింత ఘనంగా మార్చారు.సమంత, రాజ్‌లు 2025 డిసెంబరు 1న కోయంబత్తూరులోని ఇషా యోగా సెంటర్ లింగ భైరవి ఆలయంలో అత్యంత సన్నిహితుల మధ్య వివాహం చేసుకున్న విషయం తెలిసిందే. 'ది ఫ్యామిలీ మ్యాన్ 2', 'సిటాడెల్: హనీ బన్నీ', 'మా ఇంటి బంగారం' వంటి చిత్రాల్లో వీరిద్దరూ కలిసి పనిచేశారు. ఆ తర్వాత 2026 జూన్‌లో తాను గర్భవతినన్న విషయాన్ని వెల్లడించిన సమంత, 'మా ఇంటి బంగారం' చిత్రం అనంతరం ప్రసవం కోసం నటన నుంచి విరామం తీసుకుంటున్నట్లు ప్రకటించింది. ఇప్పుడు బాబు రాకతో ఆ ఇంట్లో పండగ వాతావరణం నెలకొంది.

ఆకలేస్తే చిరంజీవి గారి ఇంటికెళ్లి భోజనం చేసేవాడిని
: నాజర్ భావోద్వేగం



సినీ పరిశ్రమలో విలక్షణ నటనతో తనదైన గుర్తింపు తెచ్చుకున్న సీనియర్ నటుడు నాజర్, తన కెరీర్ ప్రారంభంలో ఎదుర్కొన్న గడ్డు పరిస్థితులను గుర్తుచేసుకున్నారు. చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టడానికి ముందు, ఆ తర్వాత అవకాశాల కోసం తిరుగుతున్న సమయంలో ఎన్నో ఆకలి రోజులను చూశానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆ క్లిష్ట సమయంలో మెగాస్టార్ చిరంజీవి కుటుంబం తనకు అందించిన మద్దతును ఆయన ఎంతో భావోద్వేగంతో పంచుకున్నారు.అవకాశాల కోసం చెన్నైలో ఎదురుచూస్తున్న రోజుల్లో భోజనానికి కూడా ఇబ్బంది పడిన సందర్భాలు ఎదురయ్యాయని నాజర్ వెల్లడించారు. అలాంటి సమయాల్లో తాను చిరంజీవి ఇంటికి వెళ్లి భోజనం చేసేవాడ్నని తెలిపారు. అప్పట్లో చిరంజీవి వరుస షూటింగులతో బిజీగా ఉండేవారని, తన స్నేహితుడి ద్వారా చిరంజీవి అర్ధాంగి సురేఖను సంప్రదించి, ఇంట్లో భోజనం ఉందో లేదో తెలుసుకునేవాడ్నని వివరించారు. భోజనం అందుబాటులో ఉందని తెలియగానే అక్కడికి వెళ్లి తిని వచ్చేవాడ్నని చెప్పారు. ఒక్కోసారి తాను వెళ్లి భోజనం చేసి వచ్చిన విషయం చిరంజీవికి తెలిసేది కాదని, ఆయన షూటింగులో ఎక్కడో ఉండేవారని తెలిపారు. వారి కుటుంబం తనకు చేసిన ఆ సాయం వెలకట్టలేనిదని నాజర్ పేర్కొన్నారు.నటన వైపు అడుగులు వేయడంలో తన తండ్రి ప్రోత్సాహం ఎంతో ఉందని నాజర్ తెలిపారు. తనలోని ప్రతిభను గుర్తించి సినీ రంగంలోకి వెళ్లమని తండ్రే సూచించారని చెప్పారు. ఆ తర్వాత చెన్నై చేరుకుని ఓ చిన్న ఉద్యోగంలో చేరారు. యాక్టింగ్ స్కూల్ ఫీజు చెల్లించే స్తోమత లేకపోవడంతో, ఆఫీస్ సమయం ముగిసిన తర్వాత అదనంగా చిన్న చిన్న పనులు చేస్తూ డబ్బు ఆదా చేసుకున్నారు. చిత్రపరిశ్రమలో ఒక నటుడిగా నిలదొక్కుకోవడానికి తనకు దాదాపు 15 ఏళ్ల సమయం పట్టిందని ఆయన వివరించారు.ఇక తెలుగు చిత్రపరిశ్రమలో తన అరంగేట్రం గురించి మాట్లాడుతూ.. వెంకటేశ్ హీరోగా తెరకెక్కిన 'చంటి' సినిమాతో తాను టాలీవుడ్‌కు పరిచయమయ్యానని తెలిపారు. ఆ సమయంలో తనకు తెలుగు భాష అస్సలు రాదని, కానీ స్టార్ హీరో అయినప్పటికీ వెంకటేశ్ ఎంతో ఓపికగా ప్రతి డైలాగ్‌ను వివరించి, పాత్ర స్వభావాన్ని అర్థం చేసుకునేలా ప్రోత్సహించారని చెప్పారు.కష్టకాలంలో చిరంజీవి, సురేఖ చూపిన దాతృత్వం.. అలాగే వెంకటేశ్ అందించిన సహకారం తన సినీ ప్రయాణంలో ఎప్పటికీ మరచిపోలేనివని నాజర్ కృతజ్ఞతతో స్మరించుకున్నారు. ఎటువంటి గుర్తింపును ఆశించకుండా నిస్వార్థంగా చేసే సాయమే అత్యంత గొప్పదని ఆయన అన్నారు.

తెలిసిన వారినే ప్రశ్నించడానికి ఎందుకు వెనుకాడుతున్నాం?



సమాజంలో ఎక్కడైనా చిన్నపిల్లలపై లైంగిక వేధింపుల ఘటన జరిగినప్పుడు అంతా ఒక్కసారిగా ఉలిక్కిపడి ఆవేదన వ్యక్తం చేస్తాం. కానీ ఆ వార్త పాతబడగానే మళ్లీ ఎప్పటిలాగే మౌనంలోకి జారిపోతామన్నది అంతే నిజం. తాజాగా ఈ అంశంపై బాలీవుడ్ నటి విద్యాబాలన్ ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నారులపై జరిగే ఇలాంటి అఘాయిత్యాలను అరికట్టే బాధ్యత పిల్లలది కాదని.. పూర్తిగా పెద్దలదేనని కుండబద్దలు కొట్టారు. 2018 నుంచి -అర్పణ్- అనే స్వచ్ఛంద సంస్థకు గుడ్‌విల్ అంబాసిడర్‌గా పనిచేస్తున్న విద్యాబాలన్.. చైల్డ్ సేఫ్టీ వీక్ సందర్భంగా సమాజంలోని లోపాలను ఎత్తి చూపారు. వేధింపులకు పాల్పడే వ్యక్తులు ఎవరూ పట్టుబడరనే ధీమాతోనే రెచ్చిపోతున్నారని విద్యాబాలన్ అభిప్రాయపడ్డారు. పిల్లల మౌనం.. కుటుంబ పరువు పోతుందనే పెద్దల భయం.. పోలీసులకు ఫిర్యాదు చేయడానికి సమాజం వెనుకాడే ధోరణే నేరగాళ్లకు కొండంత అండగా మారుతుందన్నారు. కఠినమైన అడుగులు వేయాల్సిన చోట పెద్దలంతా ఆగిపోతున్నారని.. మనకు ఎంతో నమ్మకమైన.. తెలిసిన వారినే ప్రశ్నించడానికి ఎందుకు వెనుకాడుతున్నామని విద్య సూటిగా ప్రశ్నించారు. సొంత కుటుంబంలోనే కొన్ని కఠినమైన హద్దులు గీయడం.. ఒక చిన్నారి ధైర్యం చేసి తనకు జరిగిన అన్యాయాన్ని చెప్పినప్పుడు దాన్ని గుడ్డిగా కొట్టిపారేయకుండా నమ్మడం పెద్దల కనీస బాధ్యత అని విద్యాబాలన్ గుర్తు చేశారు. ఇంటి పరువు బజారున పడుతుందనే భయంతో నిజాన్ని నాలుగు గోడల మధ్యే సమాధి చేయడం వల్ల నేరగాళ్లకు మరింత బలం చేకూరుతుందని హెచ్చరించారు. పోక్సో చట్టం ఎంత కఠినంగా ఉందో? ప్రజల్లోకి తీసుకెళ్లి నేరం చేస్తే శిక్ష తప్పదనే భయం ప్రతి ఒక్కరిలో కలగాలన్నారు. గతంలో తాను నటించిన -కహానీ 2- సినిమాలో దుర్గా రాణి పాత్ర చేస్తున్నప్పుడే బాలల వేధింపుల వెనుక ఉన్న చేదు నిజాలు.. బాధితులపై జీవితాంతం ఉండే మానసిక గాయాల గురించి లోతుగా అర్థమైందని విద్యాబాలన్ గుర్తు చేసుకున్నారు. ఆ సినిమా విడుదలైన తర్వాతే ఇన్నాళ్లూ కార్పెట్ కింద దాచిపెట్టిన ఈ సున్నితమైన అంశంపై ఇళ్లలో చర్చ మొదలైందన్నారు. అయితే ఇలాంటి కథలను తెరకెక్కించేటప్పుడు దర్శక,నిర్మాతలు బాధితులను తప్పుపట్టకుండా.. సంచలనాల కోసం కాకుండా ఎంతో బాధ్యతగా చూపించాలని సూచించారు.కవలం సినిమాలు తీయడం వల్లనో? సోషల్ మీడియాలో పోస్టులు పెట్టడం వల్లో? చిన్నారులకు రక్షణ దక్కదని విద్యాబాలన్ తేల్చి చెప్పారు. సినిమాలు కేవలం ఒక చర్చను మాత్రమే మొదలుపెట్టగలవని ఆ తర్వాత క్షేత్రస్థాయిలో పనిచేసే సంస్థలకు అండగా నిలవడం.. బాధితులకు న్యాయం జరిగేలా చూడటం అందరి బాధ్యత అన్నారు. ఇటీవలే విద్యాబాలన్ -జైలర్ 2- లో కాంత పాత్రతో ఎలా అలరించారో తెలిసిందే. కల్పక్ ఫ్యామిలీ వారసురాలిగా విద్య ఓ రేంజ్ లో అదరగొట్టారు. ప్రస్తుతం విద్య బాలన్ నటిస్తోన్న మరో మూడు బాలీవుడ్ చిత్రాలు ఆన్ సెట్స్ లో ఉన్నాయి.

'ఆయనతో ఒక్క ఫోటో చాలనుకున్నా..

ప్రముఖ నటి, దర్శకురాలు రేణూ దేశాయ్ చాలా కాలం తర్వాత మళ్లీ వెండితెరపై కనిపించబోతున్నారు. మలయాళ మెగాస్టార్ మమ్ముట్టి ప్రధాన పాత్రలో నటిస్తున్న 'ఓం' చిత్రంతో ఆమె నటిగా పునరాగమనం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆమె, ఈ అవకాశం ఎలా వచ్చింది, తన ఆరోగ్య రహస్యం ఏంటి అనే విషయాలపై ఆసక్తికరమైన వివరాలు పంచుకున్నారు.మమ్ముట్టి లాంటి గొప్ప నటుడితో కలిసి నటించే అవకాశం రావడం తనను ఆశ్చర్యపరిచిందని రేణూ దేశాయ్ అన్నారు. "గతేడాది ఆయన సినిమాలు చూస్తూ, ఎప్పటికైనా ఆయన్ను కలిసి ఒక ఫొటో దిగితే చాలనుకున్నాను. కానీ ఆయన సరసన నటించే అవకాశం వస్తుందని కలలో కూడా ఊహించలేదు" అని తెలిపారు. మహాశివరాత్రి రోజున తాను కామాఖ్య దేవాలయంలో ఉన్నప్పుడు చెన్నై నుంచి ఓ అసిస్టెంట్ డైరెక్టర్ ఫోన్ చేసి మమ్ముట్టి సినిమాలో భార్య పాత్రకు ఆఫర్ చేశారని చెప్పారు. మొదట దాన్ని ఒక ప్రాంక్ కాల్ అనుకుని నమ్మలేకపోయానని ఆమె గుర్తుచేసుకున్నారు. రెండు నెలల తర్వాత చిత్రానికి 'ఓం' అని పేరు ప్రకటించగానే తనకు గూస్‌బంప్స్ వచ్చాయని, ఇదంతా దైవ సంకల్పమేనని భావిస్తున్నానని అన్నారు.గత ఏడాది తనకు ఒక సర్జరీ జరిగిందని, దానివల్ల దాదాపు ఆరు నెలల పాటు పూర్తి విశ్రాంతి తీసుకున్నానని రేణూ దేశాయ్ తెలిపారు. ఆ సమయంలో కిచిడీ, పెసరపప్పు, సొరకాయ వంటి తేలికపాటి ఆహారం మాత్రమే తీసుకున్నానని చెప్పారు. ఈ ఆహార నియమాలు, విశ్రాంతి వల్లే శరీరంలో వాపు తగ్గి ఇప్పుడు మరింత ఫ్రెష్‌గా కనిపిస్తున్నానని తన ఆరోగ్య రహస్యాన్ని వెల్లడించారు. సోషల్ మీడియాలో సాధారణంగా కనిపించే తనకు భిన్నంగా, ఓ నటిగా మళ్లీ ప్రేక్షకుల ముందుకు రావడం సంతోషంగా ఉందని రేణూ దేశాయ్ పేర్కొన్నారు.



బన్నీ రేసులో బోయపాటి నెంబర్ - 4!



-పుష్ప- విజయంతో పాన్ ఇండియా బాక్సాఫీస్‌ను శాసిస్తున్న ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తదుపరి సినిమాల విషయం లో పక్కా ప్రణాళికతో అడుగులు వేస్తోన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం బన్నీ చేతిలో ఉన్న క్రేజీ ప్రాజెక్టుల జాబితా చూస్తే? అసక్తి అంతకంతకు రెట్టింపు అవుతుంది. అందులో మాస్ డైరెక్టర్ బోయపాటి శ్రీను స్థానం ఇప్పుడు చర్చ నీయాంశంగా మారింది. అల్లు అర్జున్ తదుపరి సినిమాల రేసులో బోయపాటి ప్రాజెక్ట్ నాలుగో స్థానంలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం బన్నీ ఫోకస్ అంతా తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ తెరకెక్కిస్తోన్న భారీ సైన్స్ ఫిక్షన్ యాక్షన్ ఎంటర్‌టైనర్ -రాకా- పైనే పెట్టారు. సన్ పిక్చర్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరు గుతోంది. గతంలో ఇద్దరి కాంబినేషన్‌లో రిలీజ్ అయిన -సరైనోడు- బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సంచలనం సృష్టించిందో తెలిసిందే. ఈ నేపథ్యంలో బన్నీ కోసం బోయపాటి పవర్‌ఫుల్ మైథలాజికల్ టచ్ ఉన్న కథను సిద్ధం చేస్తున్నారని.. అది బన్నీకి బాగా నచ్చి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ప్రచారం జరుగుతోంది.అయితే ఏ సినిమా ఎప్పుడు పట్టాలెక్కుతుందన్నది అధికారికంగా క్లారిటీ రావాల్సి ఉంది. లోకేష్ ప్రాజెక్ట్ మాత్రం వచ్చే ఏడాది పట్టాలెక్కుతుంది. ఈ సినిమా షూటింగ్ కూడా లోకేష్ వేగంగానే పూర్తి చేస్తారు. ఈ విషయంలో లోకేష్ పెద్దగా సమయం తీసుకోరు. చిత్రీకరణ ముగిసే విషయంలో లోకేష్ -లియో- స్టైటజీ అనుసరిస్తారని చిత్ర వర్గాల నుంచి తెలుస్తోంది. ఎలా చూసుకున్నా? బోయపాటి ప్రాజెక్ట్ పట్టాలెక్కాలంటే? ఎలా లేదన్నా రెండున్నరేళ్లకు పైగా సమయం పడుతుంది.

"MANA VISHWAM" vide PRGI Registration No. "TGTEL/26/A4450" Printed by SRI VENKATESWARA PRINTING SOLUTIONS, Published by Nameendla Pramod on behalf of Nameendla Pramod, printed at 11-1/B/42, BPM GREEN LANDS COLONY, PRVATHAPUR, MEDIPALLY MANDAL AND DIVISION, GHMC, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500098 and published at H No 2-96, Geesugonda, Gorrekunta editor Nameendla Pramod. Gmail- manavishwamtelugudaily@gmail.com, Cell- 6305638569